File Copy
Publication and Publications Hyd. A.P.
Telephone: 4343

ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 543
ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

సంపుటి 9 : సంచిక 8 | విజయవాడ, జులై 8, 1968 సోమవారం | 6 పేజీలు : 12 పైసలు

ఆంధ్రజ్యోతి
(సచిత్ర వార పత్రిక)
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం రప్పించి చదవండి
పేజీలు: 64 వెల: 40 పైసలు

చంద్రపురా విద్యుత్కేంద్రానికి ప్రధాని ప్రారంభోత్సవం

దేశం మొత్తంలోనే పెద్దదైన పవర్‌స్టేషన్ 420 మెగావాట్స్ ఉత్పత్తి చేయగలదట

దేశంలో కొత్త విప్లవం సాగుతున్నదనిఇందిరవివరణ

చంద్రపురా (బీహార్), జులై 7—

దేశం మొత్తంలోనే పెద్దదైన చంద్రపురా థర్మల్ విద్యుత్కేంద్రానికి ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆమె ప్రసంగిస్తూ దేశంలో నూతన విప్లవం సాగుతున్నదని పేర్కొన్నారు.

ఈ విద్యుత్ కేంద్రంలో ఇవి మూడవ దశ. దీని ద్వారా 140 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగలదు. దీనితో మిగిలిన రెండు భాగాలు 1964 అక్టోబర్‌లోను, 1965 నవంబర్‌లోను ప్రారంభించబడ్డాయి. ఇవి మూడు ఒక్కొక్కటి 140 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తాయి. అంటే మొత్తం 420 మెగావాట్లు.

ఈ విద్యుత్కేంద్రం బీహారులోని హజారిబాగ్ జిల్లా చంద్రపురా రైల్వే స్టేషన్‌కు దక్షిణాన 18 వందల ఎకరాల స్థలంలో వుంది.

ఒక ప్రక్క తోటున వర్షం కురుస్తున్నప్పటికీ, ప్రధాని ఈ కేంద్రానికి ప్రారంభోత్సవంచేశారు. దామోదర్‌లోయ ప్రాజెక్టు వంటి అంతర్రాష్ట్రీయ పథకాలు అమలులో సహకరించుకున్నట్టే ప్రజలు పరస్పర సహకారంతో కుల, మత తత్వాలను, ప్రాంతీయ తత్వాన్ని అధిగమించాలని ఆమె ఉద్బోధించారు.

తాను ఎన్నో విషయాలు చెప్పదలచుకున్నానని, కాని వర్షంవల్ల ఎక్కువసేపు మాట్లాడడానికి వీలు లేకపోతున్నదని ఆమె అన్నారు.

అభివృద్ధి పథంలో ఇండియా ఎంతో పురోగమించి వలసి వున్నదని, అయితే, ఈ మార్గంలో ఎన్నో ఆపరోధాలు వున్నవని ఆమె అన్నారు. అయినా, ప్రజలు ప్రకృతి సంపదను వుపయోగించుకునే తమ ప్రయత్నాన్ని నిర్భయంగా కొనసాగించాలని. ఇప్పుటికి మనం సాధించిన విజయాల ఫలితాలు అట్టడుగు తరగతివరకు చెళ్ళలేదని ఆమె అన్నారు.

దామోదర్‌వాలీ కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ ఎన్. ఇ. ఎస్. రాఘవాచారి ప్రధానికి, అహూతులకు స్వాగతం చెప్పారు.

ప్రధాని ప్రసంగించిన తరువాత అందరిలోకి వృద్ధ కార్మికుడు శ్రీ పరమేశ్వర్ మంత్రిమైకువద్దకువెళ్ళి ప్రధాని రాకవల్లకార్మికులు ఎంత సంతోషిస్తున్నారో, వివరించారు. ప్రధాని తండ్రి శ్రీ నెహ్రూ దామోదర్‌వాలీ ప్రాజెక్టును చూచి ముగ్ధులయ్యే వారని ఆయన పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరకు కూడా ఈ ప్రాజెక్టు పట్ల ఆసక్తి వుండడం సంతోషకరమని ఆయనఅన్నారు.

కార్మికుల జీవనోపాధి విషయం నాయకులు, పరిపాలకులు దృష్టిలో వుంచుకోవాలని ఆయన కోరారు.

'డి.యం.కె. విజయం ప్రజల క్షణికోద్రేక ఫలితం'

మద్రాసులో జరిగిన సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

మద్రాసు, జులై 7—

మద్రాసు రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక, మధ్యంతర ఎన్నికలలో డి.యం.కె. సాధించిన విజయం ప్రజలలో "క్షణికమైన ఆవేశం" ఫలితమేనని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు అన్నారు.

సత్యమూర్తి భవన్‌లో కాంగ్రెసు న్యాయవాదుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజలలో ఈ తాత్కాలికోద్రేకం కలగడానికి కారణాలు కనుగొని, వారిని చక్కబరచవలసిన బాధ్యత న్యాయవాదులదని ఆయన హెచ్చరించారు.

డి. యం. కె. అనే పార్టీ ఏ విధమైన సిద్ధాంతం గానిలేక రాజకీయ, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి సర్వసన్నద్ధమైన ఆశయాలులేని "పన్నకాడుపార్టీగా" ఆయన అభివర్ణించారు.

డి.యం.కె. అనే పార్టీ తన విజయానికి సినిమా నటీనటులపై ఆధారపడిందని విమర్శించారు.

ఈ పార్టీ కేవలం కాకతాళీయంగా పదవిని చేపట్టిందని, ప్రజలు విజ్ఞానవంతులైతే ఈ పార్టీ రూపుమాసిపోగలదని ఆయన అన్నారు.

దేశాన్ని మభ్యపెట్టి పేదప్రజలు బుద్ధిలో పుట్టింది ఈ డి.ఎం.కె. పార్టీ దీనిని ఇప్పుడు బహిరంగంగా అనే వీలులేదని కాతణం అనడం అక్రమమని, అయితే ఈ పార్టీకి అ అభిప్రాయం వుందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

దేశ పురోభివృద్ధి అంతా కాంగ్రెసు కార్యకర్తలు మనస్ఫూర్తిగాచేసే కృషిపై ఆధారపడివుందని, కార్యకర్తలందరు పార్టీని గ్రామస్థాయి నుండి పునర్నిర్మించాలని ఆయన కార్యకర్తలను ఉద్బోధించారు.

1967 సార్వత్రిక ఎన్నికలలో మద్రాసు వంటి రాష్ట్రాలలో కాంగ్రెసు విజయసాధించనంత మాత్రంలో పార్టీ ఏదో తప్పుచేసిందని ఆరోపించడం పొరబాటని, అ పరాజయాలకు కారణం కాగ్రెసులో అశ్రద్ధ. మితిమీరిన ఆత్మ విశ్వాసం ప్రధాన కారణాలని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

అనంతరం ఆయన మహిళా కాంగ్రెసు సభలో ప్రసంగించారు.

(మిగతా 6 వ పేజీలో)

లోకంతీరు

"రేపీసం పదేళ్ళయినా నా విగ్రహం అక్కడుంటుందని గట్టిగా హామీ ఇవ్వగలిగితే విగ్రహం పెట్టడానికి నాకేం అభ్యంతరంలేదు."

చైనా రాష్ట్రాలలో వర్గ కలహాల వెల్లువ

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో రెండు నెలలలో 60 వేల మందికి పైగా నిహతులైనారట

చైనీయులలో హూవా టీంగ్‌పట్ల ధిక్కారభావం

హాంకాంగ్, జులై 7—

చైనాలోని దక్షిణ రాష్ట్రమైన క్వాంగ్‌టుంగ్‌లో రెండు నెలలుగా జరుగుతున్న రక్తపాత పూరితమైన వర్గ కలహాలలో 60 వేల మందికి పైగా నిహతులైనట్టు చైనా నుంచి ఇక్కడకు వచ్చిన వారు తెలియజేశారు.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని స్థానిక సైనికదళం, అరాష్ట్రంలోని దౌర్జన్యపర్యవలణచివేతకు పీకింగ్ పంపిన ఉత్తర్వులను బహిరంగంగా ధిక్కరించినట్టు, అందువల్ల చైనా రక్షణ మంత్రి లిన్‌పియావో 64 సైనికదళాన్ని ఆ రాష్ట్రానికి తరలిస్తూ ఉత్తర్వుచేసినట్టు వీరు వివరించారు.

క్వాంగ్‌టుంగ్, రాష్ట్రం హాంగ్‌కాంగ్‌కు సరిహద్దులో వుంది.

క్వాంగ్‌టుంగ్‌కు ఉత్తరంగా దానికి పొడుగున వున్న రాష్ట్రమైన హ్యూకియెన్‌లో సైనికులు బహిరంగంగా పీకింగ్‌పై తిరుగుబాటు జరుపుతున్నట్టు ఇక్కడకు వచ్చినవారు తెలియజేశారు.

హ్యూకియెన్‌లోని సైనికాధికారి ఆ రాష్ట్రాన్ని వదలి వెళ్ళినట్టు, సైనికులు ఆయన ఉత్తర్వులను పాటించని కారణంగా ఆయన తిరిగిరాడని వారు అన్నారు.

అంతేగాక ఆ రాష్ట్రం స్థానిక కమ్యూనిస్టుపార్టీ మాజీ ప్రథమ కార్యదర్శి కనపడడంలేదట.

మధ్యప్రదేశ్‌లో భూమి శిస్తు పూర్తిగా రద్దు

రాష్ట్రప్రభుత్వానికి విధాయక్‌దళ్ సిఫారసు చేసినట్టు రాజమాత వివరణ

భోపాల్, జులై 7—

ఎస్. ఎస్. పి. కోరిక ప్రకారం, భూమిశిస్తును "పూర్తిగా రద్దు చేయాలని" సమన్వయసంఘం రాష్ట్రప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు సంయుక్త విధాయక్‌దళ్ నాయకురాలు రాజమాత విజయరాజే సింధియా ప్రకటించారు.

సంయుక్త విధాయక్‌దళ్‌లో భాగస్వామిగాని ఎస్.ఎస్.పి ఈ వారాంతంలో మిశ్రమ ప్రభుత్వంనుంచి తమ పార్టీ తరఫున గల ఇద్దరు మంత్రులను ఉపసంహరించుకొన్నది.

అయితే, ఈ మేరకు ఆర్డినెన్సు ఎప్పుడు జారీ కాగలదో నిర్దిష్టమైన తేదీని దేనిని రాజమాత తెలియచేయలేదు.

సాధ్యమైనంత త్వరలో ఆర్డినెన్సు జారీ కాగలదని మాత్రం ఆమె చెప్పారు.

భూమిశిస్తు రద్దువల్ల దాదాపు పదికోట్ల రూపాయలవరకు రెవిన్యూనష్టం వుంటుందని ఈ నష్టాన్ని పూడ్చుకొనే ప్రత్యామ్నాయపు ఏర్పాటుగా పది ఎకరాలకు పైబడిన కమతాలపై భూమి అభివృద్ధి పన్ను విధించడానికి నిర్ణయించినట్టు ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ గిల్‌పై శ్రీ గుర్నాం సవాల్

దర్యాప్తుకు సిద్ధం కావాలని లేదా పదవి వదలాలని షరతు

చండీగఢ్, జులై 7— ప్రతి పక్షం అరోపణలపై దర్యాప్తును ఎదుర్కోనైనా ఎదుర్కొనాలి లేక పోతే పదవినైనా వదలాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్‌పై మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్ సవాల్ విసిరారు.

శ్రీ గిల్‌కు వ్రాసిన ఒక లేఖలో శ్రీ గుర్నాం సింగ్ ఇలా వ్రాశారు "శ్రీగిల్ సవాయిడు ప్రజల ఎదుట స్వీకరించేందుకు సిద్ధంగా వున్నాను — ప్రజల తీర్పుకు సిద్ధంగా వున్నాను."

ఇరాక్ వ్యవసాయ మంత్రి రాజీనామా

బాగ్దాద్, జులై 7— ఇరాక్ రాష్ట్రీయ వ్యవసాయమంత్రి బ్రిగేడియర్ అబ్దుల్‌కరీం పర్‌హాన్ పదవికి రాజీనామా ఇచ్చారు.

రాజీనామా ఆమోదించబడినట్టు తెలుస్తున్నది.

ఆహారస్వయంసమృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర

మొత్తం జాతి దానికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని రిజర్వుబ్యాంకి గవర్నర్ అభిభాషణ

హైదరాబాద్, జులై 7—

భారతదేశాన్ని ఆహార రంగంలో స్వయంసమృద్ధం చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ కీలకస్థానం ఆక్రమించిందని, అందువల్ల ఈ రాష్ట్రానికి జాతి మొత్తం ప్రోత్సాహ మివ్వాలని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా నిన్న రాత్రి ఇక్కడ అభిభాషించారు

గత సంవత్సరం ధాన్యం ఉత్పత్తి అద్భుతంగావున్నా ఇంకా బియ్యం కొరతగాను, ప్రియంగాను వుందని ఆయన అన్నారు.

శ్రీ ఝా ఇంకా ఇలా అన్నారు:

"బియ్యం అసలు ప్రపంచంలోనే కొరవడిన ఆహారం. అయితే మనం అందులో స్వయంసమృద్ధత సాధించక తప్పదు. ఈ ధ్యేయాన్ని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ సహాయపడుతుంది. ఈ విషయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన తరువాత నాకు దృఢవిశ్వాసం కుదిరింది."

రాష్ట్రంలో అభివృద్ధి గమనాన్ని తీవ్రతరం చేయడానికి అదనపు వనరులను తాను కేంద్ర బ్యాంకింగ్ స్థాయిలో పరిలించగలనని ఆయన హామీ ఇచ్చారు.

అదనపు సహాయం, అసలా రావలసిన ఉత్పత్తి శక్తి ఈ రాష్ట్రానికి వున్నదని, అందుకు కావలసిన ధనాన్ని సమకూర్చడానికి మార్గాలు వెతకాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో బ్యాంకింగ్ పరిశ్రమ తగినంతగా లేదని, ఏదో బొటాబొటిగా వుందని, దీనికి సాధ్యమైనంత త్వరలో నివారణ పద్ధతి కొనుగొనాలని, అయితే అది ఒక బహ్యుత్తరమైన కఠినతరమైన పని అని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి యావత్తు లాభసాటిగా మార్చేవయత్నం మాత్రం చేయక తప్పదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ దేశంలోకెల్లా చాలా నిరుపేద రాష్ట్రాలలో ఒకటి అని, వెనుకబడిన రాష్ట్రంగా కూడా చెప్పుకోవచ్చని శ్రీ ఝా అన్నారు.

స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, పారిశ్రామికాభివృద్ధి సంస్థలు తమవంతు బాధ్యతలను ఈ రాష్ట్ర స్థితిగతుల మెరుగుదలకు నిర్వర్తిస్తున్నారని, వాని కృషి ఫలితంగా అభివృద్ధి గమనం పెరిగిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 19 పత్రికల "బ్లాక్ లిస్టు"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7— మత సామరస్యానికి, శాంతికి భంగకరమైన కొన్ని "వైఖరులను" అణచివేయాలనే పేరిట రాష్ట్ర ప్రభుత్వం 19 పత్రికలను "అంతరాయివిగా" ప్రకటించిందని తెలుస్తున్నది.

"బ్లాక్ లిస్టు"లో చేర్చిన 19 పత్రికలకు అడ్వర్‌టైజ్‌మెంట్సు యివ్వరాదని ప్రభుత్వం వివిధ శాఖల అధికారులకు, ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకు, స్థానిక సంస్థలకు ఆదేశాలను యిచ్చింది.

"ఈ పత్రికలు శాంతికి భంగకరమైన మత సామరస్యానికి హానికరమైన వైఖరులను తీసుకొన్నాయి" అని ఆరోగ్య, గృహ నిర్మాణ మునిసిపల్ పరిపాలన శాఖ జారీ చేసిన "రహస్య డి, వో. లేఖ"లో పేర్కొనడం జరిగిందని తెలుస్తున్నది.

అట్టి పత్రికలను సాధ్యమైనంత మేరకు నిరుత్సాహ పరచాలనే సంకల్పంతో ప్రభుత్వం వున్నదని చట్టరీత్యా చర్యలతోపాటు, అడ్వర్టయిజ్‌మెంటుద్వారావాటికియిచ్చే సహాయాన్ని నిలుపుదల చేయవలసిందిగా జిల్లా సంబంధశాఖ ఆదేశించిందని ఆ లేఖలో పేర్కొనడం జరిగింది.

విజయవాడ, సికింద్రాబాదు డివిజన్లలో పెక్కు రైళ్లు రద్దు

సమ్మె చట్టవిరుద్ధంగా అధికార ప్రకటన

హైదరాబాద్, జులై 7—

ఫైర్‌మెన్‌ల సమ్మె నేడు రెండవ రోజున కూడా కొనసాగిన కారణంగా సికిందరాబాదు, విజయవాడ డివిజన్లలో మరి కొన్ని రైళ్ళను రద్దు చేయడం జరిగినట్టు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రకటించారు.

సమ్మె కారణంగా ఈ డివిజన్లలో ప్రయాణీకుల ట్రాఫిక్, గూడ్స్ ట్రాఫిక్ బాగుగా దెబ్బతిన్నవి.

ఫైర్‌మెన్‌ల సమ్మె చట్ట విరుద్ధమైనదిగా సౌత్ సెంట్రల్ రైల్వే పాలక వర్గం ప్రకటించింది.

సదరన్ రైల్వే ప్రకటన

మద్రాసు, జులై 7— సదరన్ రైల్వేకి చెందిన వాయవ్య మార్గంలో రేపు (జులై 8వ తేదీ) మూడు రైళ్ళను మాత్రమే నడపనున్నట్టు నేడు సదరన్ రైల్వే కార్యాలయం ప్రకటించింది.

రేపు నడపబడే మూడు రైళ్ళు మద్రాసు-ఢిల్లీ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, మద్రాసు-హౌరా మెయిల్, మద్రాసు- హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్.

మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ చిత్రగుంటవరకుఅన్ని స్టేషన్లవద్ద ఆగుతుంది.

ఈ మూడురైళ్ళను డీజిల్ ఇంజన్లలో నడపనున్నట్టు ఆ ప్రకటనలో వివరించారు.

మద్యనిషేధం పూర్తిగా అమలుకు రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం

లిండియా ప్రొహిబిషన్ కౌన్సిల్ హర్షం

న్యూఢిల్లీ, జులై 7— రెండురోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిలభారత మద్యనిషేధమండలి కార్యవర్గ సమావేశం నేటితో ఇక్కడ ముగిసింది. రాష్ట్రంలో పూర్తిమద్యనిషేధం అమలు చేయాలని రాజస్థాన్ ప్రభుత్వం గైకొన్న నిర్ణయం పట్ల అఖిలభారత మద్యనిషేధ మండలి కార్యవర్గల హర్షం వెలిబుచ్చింది.

గాంధి శతజయంత్యుత్సవ సంవత్సరం 1969 నాటికి రాష్ట్రంలో పూర్తిగా మద్యనిషేధం అమలుచేయడంకోసం "రాజస్థాన్ శరాబ్-బంది సమితి" ప్రారంభించిన సత్యాగ్రహంవల్ల ఉత్పన్నమైనపరిస్థితిని ఈ సమావేశంలో సమీక్షించడం జరిగింది. ఈ సత్యాగ్రహం "హృదయవిదారకమైన" చర్యగా సమావేశం ఒకతీర్మానం చేసింది.

భూటాన్‌లో నిర్బంధ సైనిక శిక్షణకు ఏర్పాటు

దేశ రక్షణ వ్యవస్థను పటిష్ఠంచేసే కృషిలో భాగంగా ప్రభుత్వం ఉత్తర్వు

గాంటోక్, జులై 7—

17-40 సంవత్సరాల మధ్య వయస్సు గల దృఢకాయులందరు నిర్బంధ సైనిక శిక్షణ పొందాలని భూటాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది

దేశరక్షణ వ్యవస్థను పటిష్టం చేసే చర్యలలో భాగంగా భూటాన్ ప్రభుత్వం ఈ ఉత్తరువు చేసింది. భూటాన్ సైన్యంలో ఉన్నతమైన హోదాను లెఫ్టినెంట్ కర్నల్ మంచి బ్రిగేడియర్‌కు పెంచారు.

మూడు సంవత్సరాల క్రితం దేశంలో జరిగిన సైనిక తిరుగుబాటు అనంతరం ఉన్నత సైనికాధికారి హోదాను లెఫ్టినెంట్ కర్నల్‌కు తగ్గించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలు

విజయవాడలో పోలింగు సరళి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 7— కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు, కృష్ణా జిల్లా ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల పోలింగు కార్యక్రమం నేటి ఉదయం పదిగంటల నుంచి ఇక్కడ తాలూకాఫీసులలోను, సబ్ కలక్టర్ కార్యాలయంలోను ప్రారంభమయ్యాయి.

పట్టభద్రుల నియోజకవర్గానికి శ్రీయుతులు కోనేరు దయాకరరావు, సి. వి. ఎస్. ధన్, తూమాటి బాలకోటేశ్వరరావు జూపూడి యజ్ఞనారాయణ, కుందేటి సత్యనారాయణ, తాడేపల్లి స్వామి రామారావు ప్రభృతులు పోటీ చేస్తున్నారు.

ఉపాధ్యాయుల నియోజక వర్గానికి శ్రీయుతులు యం. వి. కృష్ణారావు, కొల్లూరి కోటేశ్వరరావు, ఆరికపూడి పూర్ణచంద్రరావు, తొల్లేటి రత్నప్రాన్సిస్, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పి.శ్రీరామమూర్తి ప్రభృతులు పోటీ చేస్తున్నారు.

పట్టభద్రుల నియోజకవర్గంలో 2284 ఓటర్లు ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 1034 ఓటర్లు కలరు.

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పట్టభద్రుల నియోజకవర్గంలో సుమారు పదిశాతం ఓట్లు పోలు అయాయి.

ఉపాధ్యాయుల నియోజకవర్గంలో అరవైశాతం ఓట్లు పోలు అయాయి.

గొల్లపూడి, గుణదల, గుంటుపల్లి, నిడమానూరు, నున్న, తాడేపల్లి, మూలపాడు గ్రామాల ఉపాధ్యాయులు. ఎన్నికల్లో పాల్గొనే నిమిత్తం స్థానిక సబ్ కలక్టర్ కార్యాలయంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణాధికారిగా విజయవాడ తహసిల్‌దార్ శ్రీ కరెట్ల వెంకటేశ్వర్లు వ్యవహరిస్తున్నారు.

తాలూకాఫీసులో జరిగే ఎన్నికలు హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ తహసిల్‌దారు శ్రీ వి. సూర్యప్రకాశరావు నిర్వహిస్తున్నారు.

ప్రతి అభ్యర్థి పోలింగ్‌స్టేషన్ల ఎదురుగా తమ కార్యాలయాలను ఏర్పరచుకుని చురుకుగా ప్రచారం చేసుకుంటున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో కనుపించే కోలాహలం ఈ ఎన్నికల్లో కూడా కానవచ్చింది.

ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓట్లలెక్కింపు బందరులోను, పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరులోను రేపు కొనసాగుతాయి.

మచిలీపట్నంలో

బందరు, జులై 7— కృష్ణా—గుంటూరు జిల్లాల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని టీచర్లు, పట్టభద్రుల నియోజకవర్గాలకు నేటి ఉదయం పది గంటలకు ఇక్కడ పోలింగు ప్రారంభమైనది.

భోజన విరామానికి ముందు పోలింగు చురుకుగా సాగింది. ఇక్కడవున్న మొత్తం 444 మంది పట్ట భద్రులలోను 200 మంది, 1200 మంది టీచర్లలోను మూడువందల మంది భోజన విరామ సమయానికి వోటు చేశారు.

1968 జులై 8 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ త్రయోదశి
త్రయోదశి : వ॥ 3_51 జ్యేష్ఠ : సా॥ 5_20
వర్జ్యం : రా॥ 12_28 నుంచి 1_54 వరకు

• • •

1968 జులై 9 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చతుర్దశి
చతుర్దశి : వ॥ 12_05 మూల : వ॥ 2_44
వర్జ్యం : వ॥ 1_18 నుంచి 2_44 వరకు
,, రా॥ 11_22 ,, 12_48 ,,

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మన క్యాసబియాంకాలు

అధికార భాషమీద రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రాన్ని చూస్తే చాలా వింతలు, విడ్డూరాలు గోచరిస్తాయి. దాన్ని విస్తృతంగా పరిశీలించటానికి ఇది స్థలం కాదుగాని, కొన్నిటిని మాత్రం ఇక్కడ పేర్కొంటున్నాము.

ఇంగ్లీషులో వున్న చట్టాలను తెలుగులోనికి అనువదించడానికి ప్రభుత్వం కొన్ని సూత్రాలను రూపొందించింది సూత్ర రీత్యా వాటిని ఆడేపించడానికి వీలులేని మాట నిజమే. కాని, వాటిని పిడుక్కి బియ్యానికి ఒకటే మంత్రమన్నట్టు, యథా తథంగా అనువర్తిస్తే మటుకు తెలుగుభాష ఖూనీకాకతప్పదు.

ముఖ్యంగా అభ్యంతరం చెప్పదగిన అంశం ఇదివరకే వాడుకలో వున్న మాటలను తొలగించి కొత్తవాటిని ప్రవేశపెట్టడం; ఆ కొత్త పదాలను ఉపయోగించి అనువాదాలలో వ్రాసిన వాక్యాలు వ్యాకరణ యుక్తంగానే వున్నాయి కదా అని ప్రభుత్వం చెబుతున్నది. కాని, వ్యాకరణం ఒక్కటే కాదు చూసుకోవలసింది. ఫలానా వాక్యం ఏ మాత్రమైనా బోధపడుతున్నదా అనేది కూడా ముఖ్యంగా చూడాలి.

రెవిన్యూ అనే మాటకు రాజస్వం అని ఎందుకు తెలుగు చేయవలసి వచ్చిందో శ్వేతపత్రం సుదీర్ఘంగా వివరించింది, ఈ వివరణ ఏ మాత్రం హేతుయుక్తంగాలేదు. రెవిన్యూ, ఇన్‌కం అనే పదాలకు కల వ్యత్యాసాన్ని వ్యక్తం చేయడానికి రాజస్వం, ఆదాయం అనే పదాలను ఉపయోగించడానికి అనువాద సంఘం నిశ్చయించిందట నిజానికి రెవిన్యూ, ఇన్‌కం అనే రెండు మాటలు ఇంగ్లీషులో సమానార్థకాలే పరిమితార్థంలో మాత్రమే రెవిన్యూ ప్రభుత్వాదాయం అవుతుంది. విస్తృతార్థంలో ప్రయివేట్ సంస్థల ఆదాయాన్ని కూడా రెవిన్యూ అనవచ్చు. అయినప్పటికి రెవిన్యూఅనే ఇంగ్లీషుమాట వచ్చిన చోటల్లా రాజస్వం అని ఉపయోగించాలని అనువాద సంఘం ఎలా నిర్ణయించింది ? దీన్నిబట్టి వార్తా పత్రికలకు వ్యాపార ప్రకటనలద్వారా వచ్చే అడ్వర్టయిజ్‌మెంట్ రెవిన్యూను ప్రకటనా రాజస్వ మని అనవచ్చునా ?

ప్రజలు ఒక మాట అర్థాన్ని సందర్భాన్ని బట్టి అవగాహన చేసుకుంటారు వ్యవహారాన్ని బట్టి, సందర్భాన్నిబట్టి అర్థచ్ఛాయలు మారుతూ వుంటాయి భూమిపై విధించే పన్నుకు భూమి శిస్తు అనే మాట వాడుకలో వున్నది. దాని నుంచి లభించే ధనాన్ని భూమి శిస్తు ఆదాయం అనవచ్చు. అయినప్పుడు భూరాజస్వం అనే మాటను తీసుకు రానక్కరలేదు.

మరొకటి : స్టేట్ అనే దానికి మనం రాష్ట్రం అని వాడుతున్నాము శ్వేతపత్రంలో దీనికి బదులు రాజ్యం అని ఉపయోగించారు. రాజ్యాన్ని మనం దేశానికి పర్యాయ పదంగా వాడుతున్నాము. సరియైన అర్థం కూడా అదే హిందీవారు మాత్రం రాష్ట్రానికి రాజ్యాన్ని, రాజ్యానికి రాష్ట్రాన్ని వాడుతున్నారు ఈ పద్ధతిని తెలుగువారి మీద ఎందుకు రుద్దవలెనో తెలియడం లేదు. మరి ఇదే శ్వేత పత్రం యునైటెడ్ నేషన్స్‌ను ఐక్యరాజ్య సమితి అని ఎందుకు వాడింది ? ఐక్య రాష్ట్ర సమితి అనాలి కదా ?

లెజిస్లేటివ్ అసెంబ్లీని మనం శాసన సభ అంటున్నాము ఈ మాట శ్వేతపత్రానికి పనికి రాలేదు. విధాన సభ అంటున్నది లెజిస్లేషన్‌ను విధానం అనాలట. పోలిసీ అనే దానికి మనం విధానం వాడుతున్నాము లెజిస్లేషన్ విధానమైతే పోలిసీకి వేరే మాటను సృష్టించు కోవాలన్న మాట

యాక్ట్‌ను మనం శాసనం అంటున్నాము ఇక అనువాద సంఘానికి పనికి రాలేదు. అసలు శాసనం అనే మాటనే శ్వేతపత్రం ప్రస్తావించలేదు. ఆ మాట వాడుకలో వున్నట్టు తెలియదేమో మరి. దానికి బదులు అధినియమం అని ఉపయోగించాలట

కాన్‌స్టిట్యూషన్ అనేదాన్ని మనం రాజ్యాంగం అంటున్నాము. దీన్నిమార్చి సంవిధానం అని అనువాదంసఘం ఎందుకు నిర్ణయించింది ? కొత్తమాటను తీసుకురావాలనే ఉబలాటమా ? హిందీవారు వాడుతున్నమాట అనా ? హిందీకి తెలుగు లోకలా వ్యవహరించ వలసిందేనా ? తెలుగుకు ప్రత్యేక వ్యక్తిత్వం లేదా ?

అనువాద సంఘం కొన్ని ఇంగ్లీషు పదాలకు చేసిన అనువాదాలు తెలుగును ఆయోమయ భాషగా చేయకతప్పదు. ఎనౌన్స్‌మెంట్, డిక్లరేషన్, ప్రొక్లమేషన్, స్టేట్‌మెంట్ అనే మాటలు ఇంచుమించుగా సమానార్థకాలైనవి. వీటిలోని స్వల్ప భేదాలన్నిటితో సహా తెలుగు పదాలను సృష్టించడం దండగ. వీటికి ప్రకటన అని ఉపయోగిస్తున్నాము. సందర్భాన్ని బట్టి అది ఏ విధమైన ప్రకటన అయినదీ పాఠకులు సులభంగా గ్రహిస్తారు. ఎనౌన్స్‌మెంటుకు చాటింపు, డిక్లరేషన్‌కు ప్రఖ్యానము, ప్రొక్లమేషన్‌కు అధిప్రఖ్యానము, స్టేట్‌మెంటుకు కథనం అని ఇన్ని మాటలు తీసుకు రావడం వల్ల గందరగోళం తప్ప మరేమీ లేదు. ప్రొమల్‌గేషన్‌కు ప్రఖ్యాపనం అనేమాట ఎవరికి అర్థం అవుతుంది ?

శ్వేతపత్రంలో మరికొన్ని తమాషాలున్నాయి. హైస్కూలు, కాలేజీ, యూనివర్సిటీ మొదలైన వాటిలో చదువుకునే వారినందరిని మనం విద్యార్థులని, స్టూడెంటులని అంటున్నాము. శ్వేతపత్రం మాత్రం స్టూడెంటుకు విద్యార్థిఅని, ప్యూపిల్‌కు శిక్షణార్థిఅని వాడాలని నిర్దేశిస్తున్నది. సందర్భాన్నిబట్టి హైస్కూలు విద్యార్థి, మిడిల్ స్కూలు విద్యార్థి, కాలేజీ విద్యార్థిఅని వ్రాస్తే సరిపోదా ?

"కారు" అనే పదం రెండేళ్ళ పిల్లవాడికి కూడా అర్థమవుతుంది. కాని పెద్దవారికి కూడా అర్థంకాని రీతిగా దాన్ని అనువాద సంఘం తెలిగించ బూనుకున్నది మోటారు వాహనాల వేర్వేరు పేర్లను తెలిగించ వలసిన పద్ధతిని ఆ సంఘం ఇలా సూచిస్తున్నది: కారు అంటే శకటం; క్యారేజి అంటే బండి; క్యాబ్ వాహిక; క్యారియర్ వాహకము; వెహికిల్ వాహనము; ట్రెయిలర్ అనువాహనము,

ఏమిటీ వెర్రి ధోరణి ? బండి అన్నా, శకటమన్నా ఒకటే. ఒకటి తెలుగు మాట, మరొకటి సంస్కృత పదం. ఈ రెండింటిని వాడడంవల్ల కార్, క్యారేజి అనే ఇంగ్లీషు మాటల విభేదం తెలుగు వాడికి అర్థమైపోతుందా ? అవే ఇంగ్లీషు మాటలను ఎందుకు ఉపయోగించరాదు ?

ఏ భాష అయినా ప్రజల వాడుక నుంచి ఉద్భవించి, వర్ధిల్లేదే తప్ప పై నుంచి ఏ దేవుడో ఒక్క సారిగా సృష్టించేది కాదు. ప్రజలు ఒక మాటను అనే కార్థాలలో ఉపయోగిస్తారు. అనేక శబ్దాలను ఒక అర్థానికి కూడా ఉపయోగిస్తారు. సందర్భాన్ని బట్టి మాటను వాడాలి. సందర్భాన్ని బట్టి అర్థాన్ని గ్రహించాలి. కొత్త అవసరానికి పాత మాట లేదైనా,- అవి అన్య భాషలవైనా సరే - వున్నవేమో చూడాలి. లేనప్పుడు కొత్త మాటలను సృష్టించుకోవాలి. అంతేకాని, వాడుకలో వున్న వాటిని కూడా తొలగించి కొత్తగా మాటలను ఎందుకు సృష్టించడం ?

అనువాద సంఘం పద్ధతి చూడగా ఇంగ్లీషులోని చట్టాలన్నిటిని మక్కీకి మక్కీ తెలుగు చేయాలని పెట్టుకున్నట్టున్నది. అలా చేయడానికి చాలిన తెలుగు మాటలు లేవు కనుక తెలుగు పేరుతో ఏ వేవో విచిత్ర, వికృత శబ్దాలను ప్రవేశపెట్టాలని చూస్తున్నది. ఇదే అనువాద సంఘం పద్ధతి అయితే, ప్రభుత్వం ఒక పని చేస్తే మంచిదేమో. ఇంగ్లీషు చట్టాల అనువాద కార్యక్రమాన్ని కొన్నాళ్లు అవతల పెట్టి, ముందు ఇంగ్లీషు డిక్షనరీ అనువాద కార్యక్రమాన్ని చేపట్టితే సరి. ఇంగ్లీషులో మాటల సంఖ్య మూడు, నాలుగు లక్షల మధ్య వుంటుంది. వాటి నన్నిటిని తాము తెలుగు అనుకుంటున్న భాషలోనికి తర్జుమా చేయించి దాన్ని అనువాదకుల చేతికిస్తే సరి. దాన్ని ఎదురుగా పెట్టుకొని అనువాదకులు ఇంగ్లీషు చట్టాలను వారికి తోచిన తెలుగులోకి దింపుతారు.

అది ఏదైనా కావచ్చుకాని తెలుగు మాత్రం కాదు దానివల్ల జరిగేది భాషాభివృద్ధి కాదు, భాషా హత్య మాత్రమే, అటువంటి అనువాదాలవల్ల ప్రజల భాషలో పరిపాలన సాగిస్తున్నట్టు ఎన్నటికి కాదు, పరిపాలనకు, ప్రజలకు సంబంధం లేకుండా చేయడమే అవుతుంది. అందువల్ల ప్రభుత్వం ఈ వెర్రి మొర్రి అనువాద ఏధానాన్ని ఎంత త్వరలో విడిచి పెడితే అంత మంచిది.

పాడి పంటలు

హెచ్చు పంటలకు భూమిని సిద్ధంచేసే తీరు

డాక్టర్ సి. దక్షిణామూర్తి

నేలలో నిరంతరము జరిగే భౌతిక, రసాయనిక జీవరసాయనిక ప్రక్రియల ద్వారాను, మార్పుల ద్వారాను ఆ నేల సారము, ఉత్పత్తి శక్తి ఆధారపడి వుంటాయి, అత్యధికమైన పంటలను పండించుటకు అనువైన నేల సారవంతమై, నీరు, గాలి ధారాళంగా ప్రవహించుటకు అనువైన నిర్మాణం కలిగి వుండాలి.

సాంద్ర వ్యవసాయ పద్ధతులను అవలంబించుట వలన నేల త్వరితగతిని సారమును కోల్పోతుంది. అందుచేత నేలకు తిరిగి పోషక పదార్థములను వెంటనే సరఫరా చేయాలి. లేకపోయినట్టయితే మంచిపంటనిచ్చే శక్తిని నేల కోల్పోతుంది. నేలను ఒక బ్యాంకితో పోల్చవచ్చును. బ్యాంకిలో మనము నిధులను చేర్చుతున్నకొలది దానినుండి మనకువచ్చే ఆదాయం పెరుగుతూ వుంటుంది. అయితే నేల అనే ఈ బ్యాంకిలో మనం ఎటువంటి నిధులను చేర్చి పేటివలన నేల ఉత్పత్తి శక్తి అధికమౌతుంది ? మంటి నిర్మాణమును మెరుగుపరచి నేల ఉత్పత్తి శక్తిని అధికము చేయుటకు రసాయనికపు పెరువులు, తృణధాన్యముల పేళ్ళు, మొళ్లు, ఆకుపచ్చని కాడలు ఎంతగానో తోడ్పడగలవని కనుగొనబడింది. భారత వ్యవసాయ పరిశోధన పరిషత్తు వారు అవలంబించిన ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రకారం గోధుమ పంట తరువాత జొన్న, మొక్కజొన్న పంటలను పండించుటవలన అత్యంత లాభదాయమైన ఫలితములు లభించినట్టు తేలినది. ఎక్కువగా రసాయనికపు పెరువులను తీసుకొనే గోధుమ రకములను వేసినకొంది ఆ యేటి కాయేడు పంట ఎక్కువౌతున్నట్టు తెలుస్తున్నది. నేలలో కాడలు, వేళ్ళు మొదలైనవి చివుళుటవలన సూక్ష్మజీవులు మరింత చురుకుగా పనిచేయ నారంభిస్తాయి. ఈ విధానంగా విఘటనము చెందిన సేంద్రియ పదార్థము, సూక్ష్మజీవులచే విడువబడిన జిగురువంటి పదార్థము చేరి, నీటిని ఇముడ్చుకొనగలిగిన సారవంతమైన మన్ను ఏర్పడుతుంది.

అనుకూలమైన సస్యపరివర్తనము ద్వారా ఆయా సస్యముల వేళ్ళ నేలను సారవంతంగా చేయుటకు తోడ్పడతాయి. రేడియో యాక్టివ్ ఐసోటోప్ ఇంజక్షన్ పద్ధతిని తృణధాన్యముల పై ప్రయోగించినప్పుడు సొనారా 64 అనే ఎక్కువగాపండే మెక్సికన్ గోధుమ రకపు వేళ్ళు నేలలో సుమారు 40 సెం॥ లోతు వరకు వ్యాపిస్తాయని తేలింది అయితే మన దేశంలో ఇంతకుముందు పండించే గోధుమ రకం వేళ్ళు నేలపైననేవ్యాపించే గుణంకలదని తేలింది. అందుచేత. పొట్టిగాపుండే, ఎస్తరపరంచే తృణధాన్యాలను నేలకు సుమారు 45 సెం॥మీ॥ లోతువరకు దున్నినట్టయితే మంచి ఫలితాలు వుంటాయని తేలింది.

మనదేశంలో ఎడాదికి నాలుగునెలలపాటు వర్షం, తక్కిన ఎనిమిదినెలలపాటు వర్షాభావం అనే విషయం మన రైతుల కందరకు తెలిసినదే. వర్షఋతువులో కురిసిన వర్షపు నీటి ద్వారా లభించే తేమను ఏవిధముగానైనా భద్రపరచుట అత్యంత లాభదాయకమైన పద్ధతి. నేలపై పొరలలో, నీటిని ఇముడ్చుకొనునట్టు నేలను తగువిధముగా తయారు చేయుట ద్వారా వర్షకాలంలో కురిసిన వర్షపునీటిని రాబోయేపంట కాలంలో లాభదాయకముగా ఉపయోగించుకొనవచ్చును. నేలను పైపైననే దున్నుటవలన పై పొరలలోని నీరు ఎక్కువగా ఆవిరికాకుండా విస్తృత ప్రాంతాలలో తేమను చౌకగా పొదుపు చేయవచ్చును.

ఒక్కొక్కచోట నేలలో ఉట్టిపొర ఏర్పడుట వలన తేమ లోపలి పొరలను చేరకుండా అరికట్టబడుతుంది. ఇటువంటిచోట ఆ గట్టిపొరను పగుల గొట్టి, క్రిందిపొరలకు తేమ చేరునట్టు చేయాలి.

ఏ విధమైన పై కప్పు లేకుండా ధారాపాతాన పరిసే వర్షాలకు గురియగు నేలల పై పొర కొట్టుకుని పోతుంది. ఈ పైపొర అతి సారవంతమైనది. వాస్తవంగా మొక్కలకు కావలసిన పోషక పదార్థాలు ఎక్కువగా ఈ పొరనుంచే లభిస్తాయి. భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో జరిపిన పరిశోధనలను బట్టి ఒక వర్ష ఋతువులో హెక్టారు నేలనుంచి మూడు టన్నుల సారవంతమైన పైపొర కొట్టుకొని పోయినట్టు తేలింది ! ఒక్క వర్షఋతువులో పరిసిన 48 సెం॥ మీ వర్షములో 34 సెం॥ మీ వర్షము నేల పైపొర కొట్టుకొని పోవుటకు కారణమైనట్టు తేలింది, నేల పైపొర నిర్మాణమును అభివృద్ధి పరచినట్టయితే వర్షపునీరు లోపలి పొరలకు చేరి ప్రవాహదేగమునకు పైపొర కొట్టు కొనిపోయే ప్రమాదం తగ్గుతుంది. నేలకొతను అరికట్టుటకు నేలను అల్పాదనముగా సరియైన పంట కూడా అవసరమే.

మన నీటి వనరులు పరిమితమైనవి. అందుచేత నీటి పారుదల ద్వారా సాగు చేయుబడే 2.6 కోట్ల హెక్టారుల నేలలో ఎంతో పొదుపుగా మనకు లభించే నీటిని ఉపయోగించుకొనవలసి వున్నది. అంతేకాక, నీటి పారుదల వసతి గల భూములకు ముడుగునీరు పోయే ఏర్పాట్లు కూడా వుండాలి. ఇటువంటి సౌకర్యములు లేక సారవంతమైన అనేక భూములు ఖార భూములుగాను, ఉప్పు నేలలు గాను తయారై పోయాయి, అందుచేత ఇటువైన నీటి పారుదల వసతులు కల్పించే భూములకు విధిగా ముడుగు నీరు పోయే యేర్పాట్లను కూడా చేసి తీరాలి.

నీటి పారుదల వసతిలోను, వర్షాధారంతోను పండించే భూములలో శాస్త్రీయ పద్ధతులలో పంటలను పండించుటకు ఒక సమన్వయాత్మక పథకం తయారు చేయబడినది. దీనివై దేశంలోని వివిధ ప్రాంతములలో ఏనిమిది కేంద్రములు నెలకొల్పబడినవి. ఈ పథకమును అమలు పరచవలసిన బాధ్యతను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ "వ్యవసాయ భౌతిక శాస్త్ర విభాగమునకు" అప్పగించారు.

అనేక రకముల రసాయనికపు పెరువులను వాడి, వివిధ వ్యవసాయ పద్ధతులను, సస్య పరివర్తన పద్ధతులను అవలంబించి భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలోను, వివిధ కేంద్రములలోను అనేక పరిశోధనలు ఇటీవలనే ప్రారంభింపబడినవి.

ఆయా శాస్త్రజ్ఞుల సమష్టి కృషి ఫలితంగా అనతి కాలములోనే ఈ పరిశోధనలు సఫలమై, అత్యధికమైన పంటలను పండించుటకు తోడ్పడగలవనుటలో సందేహం లేదు.

(ఐ.సి.ఎ.ఆర్.)

జలాశయాలలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

మన దేశములో సాలీనా ఉత్పత్తి అవుతున్న 13 లక్షల టన్నుల చేపలలో కేవలము 73 శాతం చేపలు మాత్రమే దేశములోని జలాశయాల ద్వారా లభిస్తున్నాయి. నదులు, కాలువలు, సరస్సులు, చెరువులు మొదలైన వాటిద్వారా ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో ఇతోధికముగా ఉత్పత్తిని సాధింపవచ్చును.

ప్రస్తుతం మేలైన చేప పిల్లలు దొరకని ప్రాంతములలో దేశవాళీ చేపలను, విదేశాలకుచెందిన మేలిరకపు చేపలను కలిపి సృష్టించిన చేప పిల్లలద్వారా మంచిరకపు చేపలను పెంచవచ్చును. చిన్న చిన్న చేప పిల్లలు పెరుగుటకు వాటి పరిసరములను, ఆహారమును గురించి ఇటీవల జరిపిన పరిశోధనలద్వారా అనేక కొత్తవిషయాలు కనుగొనబడినవి. ఈ పరిశోధనల ఫలితంగా చేప పిల్లలు గుంపులు గుంపులుగా చచ్చిపోకుండా అభివృద్ధిచెందే పద్ధతులు కనుగొనబడినవి.

మన దేశంలో లక్షలకొలది చెరువులు, దొరువులు నాచుపెరిగి జలచరములు వృద్ధి కాకుండా ఏవిధమైన ఉపయోగము లేకుండా పోతున్నాయి. ఇటీవల ఇటువంటి నాచును, కలుపు మొక్కలను నాశనంచేసే అనేక ఔషధములు కనుగొనబడినాయి. వీటి ఉపయోగమువలన ఈ చెరువులు, దొరువులు విశేషంగా చేపలను పెంచుటకు ఉపయోగపడతాయి. బంద నేలలోకూడా మేలురకపు చేపలను పిరిగా పెంచవచ్చును, ఈ విషయంలో ఒరిస్సా, త్రిపుర రాష్ట్రాలు ముందడుగు వేస్తున్నాయి. ప్రస్తుతం చేపలను పెంచుతున్న చెరువులలోను, సరస్సులలోను. మేలురకపు చేప పిల్లలను ప్రవేశపెట్టి ఇదివరలోకంటె ఎన్నో రెట్లు ఎక్కువ ఉత్పత్తిని సాధింపవచ్చును, ఇటీవల జరిపిన పరిశోధనల వలన కాట్లా, రోహు, మృగాల్, పెండిగండి, మీను. గడ్డిమీను, గండుమీను మొదలైన రకములను కలిపి పెంచుటవలన సాలీనా హెక్టారుకు1000 కిలో గ్రాములు బదులుగా 3,670 కి॥ గా॥ వరకు చేపలను ఉత్పత్తి చేయవచ్చునని తేలింది.

ప్రస్తుతం చేపలను పెంచుటకు అనువైన జలాశయములో 37 శాతము నీటిలో మాత్రమే చేపలను పెంచుతున్నారు. మిగిలిన 63 శాతములో 10 లక్షల ఎకరములు, చేపలను పెంచుటకు అనుకూలంగా వున్నాయి.

మిగిలిన 15 లక్షల ఎకరములు చేపలను పెంచుటకు అనుకూలమైన వాటిగా మార్చవలసి ఉంది. హెక్టారుకు కనీసం 500 కి॥గ॥ చేపలను పెంచుటకు అనుకూలంగా ఉన్నాయి, మిగిలిన 15 లక్షల ఎకరములు, చేపలను పెంచుటకు అనుకూలమైన వాటిగా మార్చవలసి ఉంది. హెక్టారుకు కనీసం 500 కి॥గా చేపలు ఉత్పత్తి అవుతాయని అంచనావేసినా ఈ 10 లక్షల ఎకరములు నుంచి సుమారు 2 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అవుతాయి. అదే విధంగా పైన పేర్కొనిన 15 లక్షల ఎకరములను చేపల ఉత్పత్తికై వినియోగించినప్పుడు అదనంగా మూడు లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి కాగలవు.

ఉప్పు నీటి మడుగులోను, దొరువులలోను విరివిగా ఆధునిక పద్ధతులపై చేపలను పెంచినట్టయితే ఇప్పటికంటె అనేక రెట్లు ఎక్కువగా చేపలు ఉత్పత్తి కాగలవు. ఇటీవల నిర్మించిన బహూద్దేశ సాధకములైన ఆనకట్టల నిర్మాణం ద్వారా చేపలను పెంచుటకు అనుకూలమైన మడుగులు విస్తారంగా ఏర్పడినాయి. వీటి నుంచి మనకు కొంత వరకు చేపలు లభిస్తున్నాయి, అయితే ఈ నీటి విస్తీర్ణమునకు తగినంతగా మనకు చేపలు లభించుటలేదు. అందుచేత శీఘ్రంగా పెరిగే చేపల రకములను ప్రవేశపెట్టుటద్వారాను, మనము ఆధునిక పద్ధతులను అవలంభించుట ద్వారాను మనము చేపల ఉత్పత్తిని ఎక్కువగా అభివృద్ధి చేయవచ్చును.

లోతు నీటిలో పెరిగే చేపలను పట్టుటకు ఆధునికమైన వలలు ఇటీవల ప్రవేశపెట్టబడినాయి, ఇటువంటి వలలను ఈ జలాశయములలో ఉపయోగించుటవలన ఇదివరలోకంటె ఎక్కువగా చేపలను పట్టుటకు వీలౌతుంది.

మన దేశంలో నానాటికి ఎక్కువగా పరిశ్రమలు నెలకొల్పబడుటచేత వాటికి సమీపంలో ఉండే నదులలోను. జలాశయాలలోను విషపూరితమైన, అనారోగ్యకరమైన అనేక పదార్థములు విడవబడుతున్నాయి, వీటివలన వాటిలో పెరిగే చేపలకు విపరీతమైన హాని కలుగుతోంది. పాశ్చాత్య దేశాలలో కూడా పారిశ్రామిక ప్రాంతాలలోవుండే జలాశయములలోని చేపలకు కూడా ఇటువంటి ప్రమాదమే లభిస్తుంది. అందుచేతనే కర్మాగారములనుంచి ఇటువంటి పదార్థములనుసీటిలో వదలుటకు ముందుతగు విధంగా శుద్ధిచేసి జలచరములకు హాని కలగకుండా జాగ్రత్తపడాలి. చేపల అభివృద్ధికి ఇటువంటి చర్యలు ఎంతగానో తోడ్పడగలవు.

[ఐ.సి.ఎ.ఆర్.]

డాక్టర్ రామకృష్ణ సలహాలు

తొలకరి ఆరంభమయింది! చెదురుమదురుగా దేశంలో వర్షాలు పడుతున్నాయి. ఇపుడు దమ్ములుచేయడం, దుక్కులు దున్నడం, జరుగుతుంది. ఈ ఋతువులో పశువులకు గురకలు, దొమ్మలు, జెబ్బ వాపులు వస్తాయి. వ్యాధి రాకుండా ముందుగానే మంచి పశువులకు "జంతు రక్షణి"అనే మందు పావు పౌను తినిపించండి. వ్యాధి తగిలిన వాటికి ఆరంభంలో అరపౌను తినిపిస్తే ఆ పశువులు వ్యాధినుంచి కోలుకొంటాయి.

ఈ ఋతువులో పశువులు, గొర్రెలు మేకలు కొత్త నీటిని, ఆహార పదార్థములను తినడంవలన వాటికి రకరకాల వ్యాధులు సోకగలవు. ఆ వ్యాధి లక్షణాలను గురించి తెలిసికొని మీ అనుభవం మీదవాడే చిట్కాలను, మందులను వాడుకొని, అనుభవంగల పశు వైద్యుల సలహాలను పొందండి. అవసరమైతే "ఆంధ్రజ్యోతి" కార్యాలయమునకు జాబు వ్రాయండి.

ఈ ఋతువులో దుక్కులు దున్నడంవల్ల అడ్రులు వాయడం గడ్డులకట్టడం. మెడనరం పట్టడం, నొప్పులు కలగడం మొదలైనవి జరుగవచ్చు. "అడ్రు మలాము" అనే మందును ముందుగానే రాచి దుక్కిదున్నిన వాటికి ఈ వ్యాధి సోకదు. వ్యాధి సోకిన వాటికి ఈ మందును అవటరోజు రుద్దుతూ ఉప్పుగాని, తవుడుగాని వేయించి కాపులు తినిపిస్తే బాగా పనిచేస్తాయి.

కారంచేడు తదితర ప్రాంతాలలో గారికుంట్లు వ్యాధివున్నదని, దీనికి తగిన నివారణ చెప్పమని చాలమంది పశు కామందులు కోరారు. వ్యాధి రాకుండా మంచి పశువులకు ఆరపౌను "స్వర్నాసవ" అనే మందును తినిపించి ముక్కులకు రోజు వుదయాన సాయంకాలమున వేప నూనెను రాచి సాంబ్రాణి పొగను వేయాలి.

పశువులకు దుక్కిని దున్నుతుండగా పొరపాటు, తదితర కారణాలవలన నాగలి కర్రు గుచ్చుకొని కాలిగొర్రు పడవచ్చు. కావున కాలిగొర్రు పడకుండా చూచుకోవాలి. పొరపాటున నాగలి కర్రు గ్రుచ్చుకుంటే లోషన్ నీటిలో అవట శుభ్రంగా కడిగి "కార్బోక్సు" అనే మందుతో కట్టుకట్టి ఈగ వాలకుండా వేపనూనెను రాయాలి.

పశువులకు రోజు నాలుగు తెల్లవుల్లిపాయలను తరిగి దానాలోగాని, విడిగాగాని తినిపించితే జీర్ణశక్తి కలిగి, వ్యాధి నిరోధక శక్తిని కలిగివుంటాయి.

డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణ

(7వ కాలం తరువాయి)

నుంచి ఎనిమిది ఏళ్ళ వరకును, అపైన వయస్సుగల చెట్లకు 100 గ్రాముల వరకు నైట్రిక్ ఎరువులు వేయాలి.

నిమ్మజాతి మొక్కలు, లోటలకు పట్టే చీడలు, తెగుళ్లు నిర్మూలించడంలో సమష్టి క్షేత్రాలకు సాయపడేందుకు ప్రభుత్వంప్రత్యేకంగా కొన్ని స్టేషన్లు ఏర్పాటు చేసింది. వానిలో సోవియెట్ పరిశ్రమలు తయారు చేసిన ప్రశస్తమైన క్రిమికీటక సంహారణ ఔషధాలు. వాటిని చల్లే స్ప్రేలు, డస్టింగ్ యంత్రాలు వున్నాయి. పొగపెట్టడంవలన చాలా మంచి ఫలితాలు లభించాయి చెట్ల మీద గుడారాలు వేసి, కీటక సంహారక గాస్‌లతో పొగబెడతారు. కీటకాలను చంపే కీటకాలను వుపయోగించడం కూడా జరుగుతుంది.

విజ్ఞానశాస్త్రాలు రూపొందించిన వ్యాపాయక పద్ధతులలో నిమ్మజాతి లోటలు పెంచుతున్న సోవియెట్ రైతులు అననుకూల వాతావరణంలోకూడా మంచి కాపు కాయిస్తున్నారు.

రష్యాలో నిమ్మ తోటల పెంపకం

సోవియెట్ యూనియన్‌లో నిమ్మజాతుల తోటలలో టాన్‌జెరైన్లు (ఆఫ్రికాలోని టాన్ జేర్సులో పండే చిన్నరకం పండు) నిమ్మ, నారింజ, ద్రాక్ష పెంచబడుతున్నాయి.

వీటిలో టాన్‌జెరైన్‌లు, ముఖ్యంగా టన్‌స్యూ రకం చాలా ఎక్కువగా వేస్తారు. సోవియెట్‌లోని అల్పోష్ణ మండలాలలోని గడ్డు వాతావరణాన్ని అదే తట్టుకొని నిలబడగలదు.

నల్ల సముద్రం వొడ్డునే, బాటుమీ-సోచీల మధ్య ఒకనన్నని పీలికలాంటి ప్రదేశంలో మాత్రమే నిమ్మ పండుతుంది. ఉత్తరాన్నుంచి వచ్చే శీతగాలుల్ని ఇక్కడ కకేషియన్ పర్వతపంక్తి నిరోధించి, వానికి రక్షణనిస్తున్నది. అంతపరిమిత ప్రదేశంలో పండుతుందేమో, సోవియెట్ లోని అన్నిమిలియన్ల ప్రజలకు, దేశంలో పండిన పంటను సరిపుచ్చడం సాధ్యంకాదు. అందుచేత సోవియెట్ యూనియన్ ఇతర దేశాల నుంచి ఈ పండును చాల హెచ్చుగా దిగుమతి చేసుకొంటుంది.

1917 లో అక్టోబరు విప్లవం జరిగాక నిమ్మజాతి రోటల పెంపకం ఎంతో పెరిగింది. అప్పటికి వ్యక్తుల స్వంత తోటలు 160 హెక్టారులుండేవి. ఇప్పుడవి కొన్ని వేల హెక్టారులలో వున్నాయి. మొత్తం నిమ్మజాతి పళ్ళ పంటలో 98 శాతం జార్జియన్ రిపబ్లిక్‌లో లభ్యమవుతున్నది.

పెద్ద పెద్ద ప్రభుత్వ క్షేత్రాల నేర్పాటు చేయడము, చిన్న చిన్న రైతు కమతాలను సమష్టి క్షేత్రాలుగాను, వ్యవసాయ సంస్థలుగాను కలిపి నిర్మాణ పరిచాక, ఈ పళ్ళ తోటల పెంపకం పెరిగింది ఈ సమష్టి క్షేత్రాలు అవసరమైన యంత్రాలు సంపాదించుకొని, నల్ల సముద్రతీరాన్ని ఎంతో కాలంగా ఆవరించివున్న ముళ్ళతుప్పల్ని నాశనం చేశాయి. మురుగుడు తోడేశాయి. ఆ సరికొత్త భూములలో నిమ్మతోటలు, లేయాకుతోటలూ వెలిశాయి.

తోటలు పెంచేవారికి శాస్త్రవేత్తల సహాయం ఎంతో లభిస్తుంది. అల్పోష్ణ మండలాలలో పెరిగేమొక్కల గురించి పరిశోధన చేసే కేంద్రం ఒకటి జార్జియాలో వుంది. స్థానిక వాతావరణానికి సద్దుకోగల కొత్త కొత్త చెట్ల జాతుల్ని వీరు రూపొందిస్తున్నారు. వ్యవసాయ పద్ధతులలోను, చెట్ల పెంపకంలోను అల్పోష్ణ మండలంలోని ఒక్కొక్క జిల్లా విభిన్న వాతావరణ, ప్రాకృతిక పరిస్థితులను అనువుగా ఏయే పద్ధతుల ననుసరించాలో శాస్త్రజ్ఞులు పరిశీలిస్తూంటారు.

దక్షిణ ప్రాంతపు బొటానికల్ గార్డెన్స్‌లో అల్పోష్ణ మండల వృక్ష విభాగం ఒకటుంది, దానిలో, అనేక జాతులు, రకాల నిమ్మలు, నారింజలు, టాన్‌జెరైన్లు, ద్రాక్షలు సేకరించారు. అదేంలో విలువయింది. మధ్య ఆసియా సోవియెట్ రిపబ్లిక్కులలో, లేమలేని అల్పోష్ణ మండల ప్రాంతాలలో నిమ్మజాతి తోటలు పెరిగే అవకాశం వున్నదేమోనని నివుణులు పరిశోధనలు జరుపుతున్నారు.

వ్యవసాయ పద్ధతులు

సోవియెట్ యూనియన్‌లో నిమ్మజాతి రోటల పెంపకానికి అనుసరిస్తున్న పద్ధతులేమిటి ?

రోటు చెట్టువానికి ఒకటి రెండేళ్ళ ముందుగానే పొలం సిద్ధం చేస్తారు. వెద్యుడోయేరోటు రెవిన్ ప్రదేశంలో పుంచేచుట్టూ, దాలుల నుంచి రక్షణను క్రిస్టోమెరియాచెట్లో, యూకలిప్టస్ చెట్లో గోడ పెట్టినట్టుగా నాటేస్తారు. కొట్టిడా వల్లం లాంటి నీరు నిలిచే పల్లపు ప్రదేశం అయితే ముడుగు రోడించేస్తారు. లేమలేని ప్రాంతాలయితే రోటలంతా నీటి గొట్టాలు అమర్చి, నీటిని పారించడం గాక, న

అరబ్ భూభాగాల విమోచనకు మాస్కో సహాయం

రష్యన్ నాయకులు తనకు హామీనిచ్చినట్టు ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

మాస్కో, జులై 6—

ఇజ్రాయెల్ ఆక్రమించుకొన్నఅరబ్ భూభాగాల విమోచనకుతమకు తోడ్పడగలమని సోవియెట్ యూనియన్ వాగ్దానం చేసినట్టు అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ నే డిక్కడ చెప్పారు.

రెండు రోజుల సంభాషణల తర్వాత సోవియెట్ నాయకులకు ఈజిప్టు నాయకుడు ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ ఆ యన పై విధంగా చెప్పినట్టు టాస్ వార్తా సంస్థ వెల్లడించింది.

అయితే సోవియెట్ సహాయం ఏరూపంలో వుండేది ఆయన తెలియజేయలేదు.

ప్రెసిడెంట్ నాసర్ ప్రసంగానికి పద్గోర్నీ సమాధానం చెబుతూ ఈజిప్టుకు రష్యా సహాయం కొనసాగగలదని, ప్రస్తుత సంభాషణలు రెండు దేశాల మధ్యగల అవిచ్ఛిన్న మైత్రిని దృఢతరం చేసినవని చెప్పినట్టు టాస్ వెల్లడించింది.

1967 జూన్‌లో పోరాటం జరిగినప్పుడు బలవరచినట్టుగానే అరబ్‌ల హక్కులను సోవియెట్ యూనియన్ బలపరచగలదన్న విశ్వాసం తనకు కలిగినదని నాసర్ చెప్పారు.

సోవియెట్ - అరబ్ మైత్రి నానాటికి పెంపొందగలదని ఆయన అన్నారు.

ప్రసిడెంట్ నాసర్ కొద్ది రోజులపాటు మాస్కో శివారులలో వున్న ప్రభుత్వ భవనంలో విశ్రాంతి తీసుకుంటారు. ఆయన అక్కడ బ్రెజ్నేవ్, కోసిగిన్‌లతో చర్చలు జరుపుతారు.

అసలు కార్యక్రమం ప్రకారం ఆయన క్రిమియాలో విశ్రాంతి తీసుకొనవలసివున్నది. ఆయన కార్యక్రమంలో మార్పును నేటి ఉదయం ప్రకటించారు.

ఆయన వచ్చే శుక్రవారంవరకు ఇక్కడ వుండేదీలేనిదీ అరబ్‌వర్గాల వారు చెప్పలేక పోతున్నారు.

ఉభయ పక్షాలవారు ఇజ్రాయెల్ దురాక్రమణ ఫలితాలను తొలగించడానికి గల మార్గాలను గుర్తించి, రెండు దేశాలకును సంబంధించిన సమస్యలను గురించి చర్చించిట్టు టాస్ వెల్లడించింది.

ఇద్దరు నాగవిద్రోహ నాయకుల రాజీనామా

ఎన్నికలలో పాల్గొనేవిషయంలో తగాదా ఫలితంగా

కోహిమా, జులై 6— నాగ భూమిలో జరగబోయే సాధారణ ఎన్నికలలో పాల్గొనే విషయంలో అభిప్రాయభేదాలు రావడం వలన నాగవిద్రోహుల రాజకీయపార్టీ అయిన నాగా నేషనల్ కౌన్సిల్ నుంచి ఇద్దరు నాయకులు రాజీనామా ఇచ్చారు.

ఆ ఇద్దరు నాయకులు శ్రీ విఖాల్. శ్రీ తాజన్లు. వీరిద్దరూ నాగభూమి కౌన్సిల్ మాజీ సభ్యులు.

అణ్వస్త్ర రహిత దేశాల సమావేశం

పాల్గొనడానికి ఇండియా అంగీకారం

న్యూయార్క్, జులై 6— జినీవాలో ఆగస్టు 29 న ప్రారంభమయ్యే అణ్వస్త్ర రహిత దేశాల సమావేశంలో తమ దేశం పాల్గొంటుందని భారతదేశం ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్‌కు నేడు అధికారరీత్యా తెలియజేసింది.

కాశ్మీర్ పై పాక్ వాదన

ఇండియా తిరస్కృతి

న్యూఢిల్లీ, జులై 6— కాశ్మీర్‌పై తమ స్వంత వ్యవహారమని చెప్పే వాదనను భారతదేశం విడిచిపెట్టాలని భద్రతా సంఘం అధ్యక్షునికి పాకిస్తాన్ తాజాగా వ్రాసిన లేఖలో తెలియజేసిన కోర్కెను భారత ప్రభుత్వం తిరస్కరించింది.

పాకిస్తాన్ లేఖకు ఇండియా సమాధానం ఇప్పుడు తయారుచేస్తున్నారు. దానిని త్వరలో భద్రతాసంఘం అధ్యక్షునికి పంపిస్తారు.

1968-69 లో 70 లక్షల చెట్లను నాటాలని పంజాబ్ అటవీ శాఖ నిర్ణయించినట్టు చండీఘర్ వార్త.

శత్రువు ఆస్తి స్వాధీనం సమస్య

రాష్ట్రపతిచే ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, జులై 6—శత్రువు ఆస్తులకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి నేడు జారీచేశారు.

దేశ రక్షణల నిబంధనల క్రింద ఇది వరకే ఒకనికి అప్పగించబడిన శత్రువు ఆస్తిని తన స్వాధీనంలో అట్టిపెట్టుకొని, నిర్వహించడాన్ని కొనసాగించడానికి ఈఆర్డినెన్స్ అవకాశం కల్పిస్తుంది.

లోగడ ఇచ్చిన అధికారాలు 1968 జులై 10 వ తేదీకో రద్దు అవుతాయి. అందువలన ఈ ఆర్డినెన్స్ జారీచేశారు.

ఇందుకుఅవసరమైన బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెడతారు.

ఇప్పుడు సుమారు 27 కోట్ల రూపాయల శత్రువు ఆస్తి కస్టోడియన్ స్వాధీనంలో ఉంది.

నాగిరెడ్డి ప్రభృతుల బహిష్కరణ

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో ఆమోదం

కలకత్తా, జులై 6 — మార్క్సిస్టు పార్టీ ఆంధ్ర శాఖ నుంచి శ్రీ నాగిరెడ్డి, మరి ముగ్గురి బహిష్కరణను పొలిట్ బ్యూరో ఆమోదించింది.

పొలిట్ బ్యూరో ఈ వారాంతంలో ఇక్కడ సమావేశమైనప్పుడు ఆమోదించిన తీర్మానంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరోలపై శ్రీ నాగిరెడ్డి, మరి ముగ్గురు సభ్యుల తిరుగుబాటువల్ల ఉత్పన్నమైన పరిణామాలను గురించి శ్రీ పి. సుందరయ్య, శ్రీ ఎం. బసవపున్నయ్య సమర్పించిన నివేదికను సభ్యులు విన్నతర్వాత వారి బహిష్కరణకు పొలిట్‌బ్యూరో ఆమోదించినట్టుఆతీర్మానంలో పేర్కొన్నారు.

తమ వైఖరిని పార్టీ ప్లీనం ముందువుంచడానికి నాగిరెడ్డి ప్రభృతులకు పూర్తి స్వేచ్ఛ నివ్వడంజరిగిందని, దాన్ని ప్లీనంమార్క్సిస్టు వ్యతిరేక, దుందుడుకు విధానంగా భావించి తిరస్కరించినదని పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

బారాబత్తి రాఫిల్‌లో 25 వేలరూపాయలు బహుమతి వచ్చిన శ్రీమతి రాఘవమ్మకు ఏలూరులో జరిగినసభలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీ మోతే కృష్ణారావు చెక్కును బహూకరిస్తున్న దృశ్యం

ఇండో-పాక్ సంబంధాలు

రాష్ట్రపతి రష్యా పర్యటన సందర్భంలో సోవియెట్ నాయకులతో చర్చించే అవకాశం

డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడే మాస్కో సందర్శన

మాస్కో, జులై 7—

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ సోవియెట్ యూనియన్‌లో అధికార రీత్యా పర్యటించే నిమిత్తం రేపు ఇక్కడకు రానున్నారు.

గతసంవత్సరం ఎన్నికల పిదప, రాష్ట్రపతి పదవిని స్వీకరించిన తరవాత డాక్టర్ జాకిర్ హుస్సేన్ సోవియెట్ యూనియన్‌లో అధికార పర్యటనకు రావడం ఇదే ప్రథమం.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ క్రెమ్లిన్‌లో సోవియెట్ నాయకులతో కనీసం ఒక పర్యాయం చర్చలలో పాల్గొంటారు.

ఆ పిదప ముఖ్యమైన రాష్ట్రనగరాలలో ముఖ్యంగా మధ్యఆసియాలో వారంరోజుల పర్యటనకు రాష్ట్రపతి బయలుదేరుతారు.

రాష్ట్రపతివెంట విదేశాంగ కార్యదర్శి పళోదాలో శ్రీ రాజేశ్వర్‌దయాళ్, వాణిజ్య మంత్రిత్వశాఖకు చెందిన పలువురు అధికారులు వుంటారు.

క్రెమ్లిన్‌లో జరిగే చర్చలలో ఇండో-పాకిస్తాన్ సంబంధాలు, మధ్యప్రాచ్యం, అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయడానికి ఇండియా నిరాకరణ, వియత్నాం, మున్నగు సమస్యలు ప్రస్తావనకు రాగలవని తెలుస్తున్నది.

ఉభయ దేశాల మధ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల విషయం గురించి కూడా చర్చించడం జరుగుతుంది.

వచ్చే వేడేళ్ళకాలంలో సోవియెట్—ఇండియన్ వాణిజ్యం అభివృద్ధి విషయమై భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ఇటీవలే ఇక్కడకు వచ్చి చర్చలు జరపడం జరిగింది. వాణిజ్య మంత్రిత్వశాఖ అధికారులు, రాష్ట్రపతి ఈ చర్చలకు సంబంధించి మరికొన్ని అంశాలను చర్చించగలరని తెలుస్తున్నది.

మాస్కోలో రెండు లేదా మూడు రోజులు గడిపిన పిదప, రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ లెనిన్‌గ్రాడ్, ట్బిలిసి, తాష్కెంట్, సామర్కండ్, బుఖారాలలో పర్యటిస్తారు.

రాష్ట్రపతి తిరిగి 19 వ తేదీన స్వదేశం పయనం కాగలరని తెలుస్తున్నది.

డాక్టర్ బ్లెయిబర్గ్ ఆరోగ్య పరిస్థితి

ఆందోళనకరంగా వున్నదట

కేప్‌టౌన్, జులై 7— ప్రపంచంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సపొందినవారిలో ఎక్కువ కాలంగా జీవించివున్న డాక్టర్ ఫిలిప్ బ్లెయిబర్గ్ పరిస్థితి చాలా తీవ్రంగా వున్నది.

డాక్టర్ బ్లెయిబర్గ్‌కు గుండె. ఊపిరితిత్తులు రెండింటిని మార్చే చికిత్స అవసరం కావచ్చునని వైద్యవర్గాలవారు నిన్న తెలియజేశారు.

బ్లెయిబర్గ్ ఊపిరితిత్తులు రెండింటికి నిమోనియా సోకినట్టు, ఈ వ్యాధి విర్యాలనకు కొత్త ఊపిరితిత్తిని అమర్చవలసిన అవసరం వున్నట్టు ఆస్పత్రి వర్గాలవారు తెలియజేశారు.

తిరిగి గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు డాక్టర్ బ్లెయిబర్గ్ నిరాకరణ

కేప్‌టౌన్, (దక్షిణాఫ్రికా) జులై 7— తిరిగి రెండవసారి గుండె మార్పిడి శస్త్ర చికిత్స పొందడానికి డాక్టర్ ఫిలిప్ బ్లెయిబర్గ్ నిరాకరించినట్టు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

మరొక వ్యక్తి గుండె లభ్యమైనప్పటికీ, శస్త్రచికిత్స పొందడానికి బ్లెయిబర్గ్ అంగీకరించలేదట.

గుండెమార్పిడి శస్త్ర చికిత్స చేయడంలో నిపుణులైన డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్, డాక్టర్ బ్లెయిబర్గ్‌కు శస్త్ర చికిత్స జరపడానికి రాత్రిఅంతా అనువత్రిలోనే వేచియున్నారు. మెదడు గాయాలతో మరణించిన ఒక యువతినిగుండె లభ్యమైనప్పటికీ, 59ఏండ్ల దంత వైద్యుడు డాక్టర్ బ్లెయిబర్గ్ శస్త్రచికిత్స నిర్వహణకు అనుమతించే ఎత్రంపై సంతకంచేయడానికి నిరాకరించారు.

వక్రతి సిద్ధమైన కారణాలతోనే "మరణం" పొందాలని డాక్టర్ బ్లెయిబర్గ్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

బొంబాయి, జులై 8 — మహారాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరవు భత్యాన్ని పెంచింది.

నదీజలాల చట్టం సవరణ బిల్లు

పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 6 —అంతర్రాష్ట్రీయ నదీజలాల వివాద చట్టాన్ని పార్లమెంట్ వచ్చే సమావేశంలో సవరించవచ్చు.

వివాదాలను పరిష్కరించే నిమిత్తం ఎక్కువమంది న్యాయమూర్తులతో ట్రిబ్యునల్ ఏర్పాటుకు ఈ సవరణ అవకాశం కల్పిస్తుంది.

ప్రస్తుతంవున్న చట్టం ప్రకారం ట్రిబ్యునల్‌లో ఒక న్యాయమూర్తి వుండగా, ఈ సవరణ వారి సంఖ్యను ముగ్గురికి పెంచడానికి అవకాశం కల్పిస్తుంది.

వీరు సుప్రీంకోర్టు, లేదా హైకోర్టులలో పనిచేస్తున్న లేదా పనిచేసిన న్యాయమూర్తులై వుండాలని ఈ సవరణ సూచిస్తుంది.

ఈ సూచనను ముందుగా పరిపాలనా సంస్కరణల సంఘానికి చెందిన కేంద్ర—రాష్ట్ర సంబంధాల పరిశీలకబృందం చేసింది. దాన్ని ఇటీవల జరిగిన జాతీయ సమైక్య సాధనసమితి ఆమోదించింది.

కలకత్తాలో ఫుట్‌బాల్ ఆటవద్ద గలాటా

50 మందికి గాయాలు : బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, జులై 6—మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్‌ను తూర్పు బెంగాల్ క్లబ్ ఓడించడంతో అసంతృప్తి చెందిన ఫుట్‌బాల్ ప్రేక్షకులతో నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన గలాటాలో ఇరవై మంది పోలీసులతో సహా కనీసం 50 మంది గాయపడ్డారు.

ప్రమాద పరిస్థితిలో ఉన్న ముగ్గురితో సహా గాయపడినవారికందరినీ ఆస్పత్రికి పంపించారు.

ఫలితం పట్ల అసంతృప్తి చెందిన ప్రేక్షకులు కొందరు మహ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ టెంట్‌పై దాడి చేసి నాశనం చేసినట్టు, వెంటనే టెంట్‌లో ఉన్నవారు తిరిగి రాళ్ళు విసిరినట్టు పోలీసువర్గాలు తెలియజేశాయి.

పరిస్థితి అదుపుతప్పుతున్న సమయంలో పోలీసులు లాఠీఛార్జీ చేసి, తరువాత పందొమ్మిది భాష్పవాయు తూటాలను ప్రేల్చారు.

గుంపు చెదిరిపోతూ పోలీసులపై రాళ్ళు విసిరారు. అందుమూలంగా పది మంది పోలీసులకు గాయాలు తగిలాయి.

ఈ సందర్భంగా పద్దెనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పారిస్‌లో హారిమన్‌తో ఉథాంట్ చర్చలు

వియత్నాం శాంతి సంభాషణల సరళిపై

పారిస్, జులై 6—

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి హారిమన్‌తో చర్చలు జరిపారు.

అ తర్వాత ఆయన ఉత్తర వియత్నాం ప్రతినిధి క్వాన్‌ట్రీతో చర్చలు జరపవలసి వుంది.

ఉథాంట్ ఇక్కడకు వచ్చిన వెంటనే అమెరికా-దౌత్య కార్యాలయంవద్ద పత్రికల వారితో మాట్లాడుతూ శాంతి సంభాషణలు ఏ స్థితిలో వున్నదీ అంచనా వేయడానికి తాను ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు.

మీరు ఏవైన నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేస్తారా? అని ప్రశ్నించగా "లేదు" అని బదులు చెప్పారు.

ఉథాంట్ పారిస్ రాక

వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొంటున్న అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధులతోను, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మైఖేల్ డెబ్రేతోను చర్చలు జరపడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడకు వచ్చారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గ సభ్యులను ఉథాంట్ కలుసుకొనగలరని హానోయ్ ప్రతినిధి చెప్పారు కాని ఎవరిని కలుసుకోనేది, ఈ సమావేశం ఎప్పుడు జరిగేదీ విస్పష్టంగా పేర్కొనలేదు.

ప్రస్తుతం ప్రాక్పశ్చిమ రాజ్యాల రాజధానులలో పర్యటిస్తున్న ఉథాంట్ నేటి రాత్రి తిరిగి జినీవా చేరవలసివున్నది.

ఉథాంట్ ఇక్కడకువచ్చేవరకు ఆయన అమెరికా, హానోయ్ ప్రతినిధివర్గ సభ్యులను కలుసుకొనగలరన్న ప్రకటన వెలువడలేదు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి డెబ్రే తో ఉథాంట్ వియత్నాం, పశ్చిమఆసియాసమస్యలను గురించి చర్చించగలరని అనుకుంటున్నారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించి మధ్యప్రదేశ్ ఉద్యోగుల ప్రదర్శన

పోలీసులచే బాష్పవాయువు ప్రయోగం

భోపాల్, జులై 6—నిషేధాజ్ఞలను ధిక్కరించి ముఖ్యమంత్రి నివాసగృహం వద్దకు బయలుదేరిన మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించి లాఠీఛార్జి చేశారు.

ముఖ్యమంత్రి ఇంటిముందు ప్రదర్శనలు జరపడానికి వారు ఊరేగింపుగా బయలుదేరారు. సుమారు అయిదువేల మంది, నేడు తమ కార్యాలయాలకు హాజరుకాకుండా ఆ ఊరేగింపులో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇంటిల్లో సంయుక్త విదాయక దళ సమన్వయ కమిటీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరవు భత్యం ఇవ్వాలన్న తమ కోర్కెలను గురించి చర్చించడానికి సమావేశం కావలసి ఉంది.

ఈ సందర్భంగా పోలీసులు అరుగురిని అరెస్టు చేశారు. లాఠీ ఛార్జీ మూలంగా ఏడు మంది ప్రదర్శకులు గాయపడినట్టు ఉద్యోగుల ద్వారా తెలిసింది. కాని అధికారులు ఈవిషయం విరాకరించారు.

జాతీయసమైక్యసాధన మండలి తీర్మానాలు

రాష్ట్రమంత్రివర్గం నిర్ణయాలు

హైదరాబాద్, జులై 6— కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన జాతీయ సమైక్య సాధన మండలి సమావేశంలో చేసిన తీర్మానాలను సమర్థవంతంగా అమలు జరపడానికి వివిధ పథకాలను రూపొందించడం ఆంధ్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

అసెంబ్లీ సమీపంలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, జులై 7—ఆంధ్రప్రదేశ్ శాసనసభ అవరణకు మైలు దూరంలో అయిదుగురు, అంతకు మించి మనుషులు గుమికూడడాన్ని, ఊరేగింపులు జరపడాన్ని నిషేధిస్తూ, హైదరాబాద్, సికింద్రాబాద్ పోలీసు కమిషనర్ ఒక ప్రకటన చేశారు.

రేపు శవ శేదీ ఉదయం అరు గంటలు నుంచి 13వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది.

పెంబర్లో జాతీయ పైనిక దళాలు జరిపిన దాడులలో రెండు వేలమంది కమ్యూనిస్టులను అరెస్టు చేసినట్టు, శర్తా వార్త.

ప్రత్యేక తమిళనాడు త్వరలో ఆందోళన

ద్రవిడకజగం నాయకుడు నాయకర్ బెదరింపు

సేలం, జులై 7—

ప్రత్యేక తమిళనాడు కోసం తాను త్వరలో ఆందోళన ప్రారంభించనున్నట్టు ద్రవిడ కజగం నాయకులు శ్రీ ఐ. వి. రామస్వామి నాయకర్ ఒక బహిరంగసభలో అన్నారు.

ద్రవిడ మున్నేట్ర కజగంను కూలిత్రోసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు ఇప్పుడు పటిష్టంగానే వున్నాయని శ్రీ నాయకర్ అన్నారు.

తమిళనాడు పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నందుకు, ఢిల్లీ నుంచి మద్రాసు రాష్ట్రానికి పదివేలమంది పోలీసులను పంపడాన్ని, ఆయన విమర్శించారు.

ద్రవిడకజగం పార్టీని కేంద్రం నిషేధించినా తనకు ఆశ్చర్యం కలిగించదని, ప్రజాస్వామ్యంలో కేంద్రానికి విజయం విశ్వాసం వున్నట్టయితే తమిళనాడు ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడడం అభిమతమా అన్నది తెలుసుకొనడానికి జనవాక్యసేకరణ జరిగితీరాలని ఆయన ఉద్ఘాటించారు.

కెనడా మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

29 మందిలో ఎనిమిది మంది కొత్తవారు

అట్టావా, జులై 7—కెనేడా మంత్రివర్గం నిన్న రాత్రి ప్రమాణ స్వీకారం చేసింది. మొన్న జరిగిన ఎన్నికలలో అఖండవిజయం పొందిన ప్రధాని పియరీట్రూడో తన మంత్రివర్గంలో 29 మందిని నియమించారు. వీరిలో ఎనిమిదిమంది కొత్తవారు. పదిహేను మంది మంత్రుల శాఖలు మారిపోయాయి.

వ్యవసాయ క్షేత్రాల అవసరాలు

అవగాహన రంగం ఏర్పాటు

బొంబాయి, జులై 7—దేశం మొత్తం మీద చిన్నతరహా, వ్యవసాయ క్షేత్రాలలో వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన అవసరాలను, యదార్థపరిస్థితులను అవగాహన చేసుకునేటందుకై వ్యవసాయ ఆర్థిక అవగాహనరంగాన్ని ప్రణాళికాసంఘం ప్రారంభించింది.

రెండు మూడు నెలలలోగా వ్యవసాయ ఆర్థిక సంబంధమైన లెక్కలను సేకరించడం, అనుగుణమైన కార్యక్రమాలను రూపొందించి అనుసరించడం ఈ రంగం విధులలో ముఖ్యమైనవి.

ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ బి. వెంకటప్పయ్య ఈ శాఖకు అధిపతి. ఇప్పుడు ఆయన ఈ విషయమై అన్ని రాష్ట్రాలలోను పర్యటిస్తున్నారు.

శ్రీనగర్ జులై 6— బరముల్లా జిల్లాలోని సరిహద్దుగ్రామమైన కన్‌జల్‌వాన్‌లో నేడు టీ త్రాగి నలుగురు మరణించారు.

అటి విషపూరితమైంది.

తతిమా అయిదుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుందని తెలుస్తున్నది.

తుంగభద్ర బోర్డు కొనసాగవలసిన అవసరం లేదట

— మైసూర్ ముఖ్యమంత్రి వాదన

బెంగుళూరు, జులై 6—

తుంగభద్ర ఇరిగేషన్ బోర్డు భవిష్యత్తుపై మైసూరు ప్రభుత్వం వైఖరిలో ఎట్టి మార్పు లేదని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నే డిక్కడ పునరుద్ఘాటించారు.

తుంగభద్ర ఎగువ కాల్వ పూర్తి అయిన తర్వాత ఇరిగేషన్ బోర్డు కొనసాగవలసిన అవసరంలేదని మైసూరు ఈ వరకే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినదని ఆ యన అన్నారు.

బోర్డు రద్దుకు తాము వ్యతిరేకులమని ఆంధ్రా రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ భయపడవలసిన అవసరం లేదని అన్నారు.

బోర్డు రద్దు అయిన తర్వాత కూడా ముందుగా చేసుకొన్న ఒప్పందం ప్రకారం తుంగభద్ర నీటి సరఫరాను కొనసాగించగలమని ఆయన చెప్పారు.

తొమ్మిది, పది తరగతులు

ప్రారంభించడానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి

హైదరాబాద్, జులై 6— ఎనిమిది, తొమ్మిది తరగతులు లోగడే వున్న పాఠశాలలో తొమ్మిది, పది తరగతులు ప్రారంభించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

ఈ సంవత్సరం నుంచి పదవతరగతికి పబ్లిక్ పరీక్షలు పెట్టాలని లోగడ చేసిన నిర్ణయం దృష్ట్యా ప్రభుత్వం ఈ అనుమతి ఇచ్చింది.

ఈ విద్యా సంవత్సరంలో మూడు వందలకు పైగా పాఠశాలలు ఈ తరగతులను ప్రారంభిస్తాయి.

ధూమపానానికి స్వస్తి చెప్పిన సినీ నటులు

బొంబాయి, జులై 7— భారతీయ సినీ రంగంలోని పలువురు అగ్రశ్రేణి నాయకులు "ధూమపానానికి" స్వస్తి చెప్పినట్టు ఫిలిం పరిశ్రమలోని వర్గాలద్వారా తెలుస్తున్నది.

సిగరెట్లు త్రాగడంవల్ల కలిగే హానివి గుర్తించి, వారు ఈ నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

వీరిలో సునీల్‌దత్, ధర్మేంద్ర, శశికపూర్, బిశ్వజిత్, రాజేష్ ఖన్నా, ప్రాణ్ ప్రభృతు లున్నారు.

"ఫైర్‌మెన్ సమ్మె చట్టవిరుద్ధం"

దక్షిణ మధ్య రైల్వే అధికారుల ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 —దక్షిణ మధ్య రైల్వే నేటి సాయంత్రం ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ ఇంజన్ ఫైర్‌మెన్ సమ్మెపట్ల విచారం వెలిబుచ్చింది. ఈ సమ్మె చట్టవిరుద్ధమైనదని, న్యాయ విరుద్ధమైనదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాలను రేవుల నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల నుంచి బియ్యాన్ని కేరళ మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు రవాణా చేయడానికి రైల్వేలు శాయశక్తులా కృషిచేస్తున్నవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పేస్కేళ్ళను సవరించాలని, వేతనాల వ్యవస్థను మార్చాలని, జస్టిస్ రాజ్యాధ్యక్ష అవార్డులను సవరించాలని ఫైర్‌మెన్ కోరుతున్నట్టు తెలుస్తున్నది

అధికారుల ఆందోళన

న్యూఢిల్లీ, జులై 6— దక్షిణ, దక్షిణ మధ్యరైల్వేలలో ఫైర్‌మన్ మూకుమ్మడిగా సెలవుపెట్టడంవల్ల ఆ రెండు రైల్వేలలోను ప్యాసింజర్స్ గూడ్సు రైళ్ళ రాకపోకలకు తీవ్రఅంతరాయం కలిగింది.

ఇక్కడకు వచ్చిన వార్తా సమాచారం ప్రకారం పరిస్థితి అధ్వాన్నంగా వున్నట్టు తెలుస్తున్నది. దానిఫలితంగా దక్షిణమధ్య రైల్వే ఎనిమిది ప్యాసింజర్ రైళ్ళను రాదాపు 300 గూడ్సు రైళ్ళను రద్దుచేయగా దక్షిణరైల్వే 40 ప్యాసింజర్ రైళ్ళను, 80 గూడ్సు రైళ్ళను రద్దుచేసింది.

లఘు పరిశ్రమలకు ముడి వస్తువులు

రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జరగగలదని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 6—

లఘు పరిశ్రమలకు ముడివస్తువులను ఇకనుంచి రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందజేయడం జరగగలదని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ నేడు వెల్లడించారు.

లఘు పరిశ్రమల సమన్వయ సంఘం సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రితో పాటు ఇతరులు చేసిన సూచనకు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ అంగీకరించారు.

తూర్పుప్రాంతం అభివృద్ధికికృషి జరగగలదని, లఘుపరిశ్రమలు, సహకారసంఘాల ద్వారా ప్రగతి సాధనకు చర్యలు గైకొనగలమనికూడ ఆయన హామీనిచ్చారు.

లఘుపరిశ్రమల రంగంలో ఉద్యోగ పరిస్థితిని గురించి ప్రధానికి ఉపప్రధానికి సభ్యుల అభిప్రాయాలను తెలియజేయగలమని ఆయన అన్నారు.

లఘుపరిశ్రమల రంగంలో అభివృద్ధిని 14, 15 శాతం సాధించాలని మంత్రి సూచించారు.

కడచిన సంవత్సరాలలో లఘుపరిశ్రమల అభివృద్ధి తగ్గిపోతున్నదని కూడ ఆయన వెల్లడించారు.

రాష్ట్రాలు తమ బడ్జెటులో నూటికి అరు వంతులు లఘుపరిశ్రమలకు కేటాయించాలని ఆయన సూచించారు.

దేశంలో ఆహార ధాన్యాల పరిస్థితి

ఈ సంవత్సరాంతానికి మరింత మెరుగుకాగలదట

న్యూఢిల్లీ, జులై 7—ప్రస్తుతపు పంట సంవత్సరం ఇంకా మూడు నెలలలో పూర్తి కానుండగా, ఆహారపదార్థాల పరిస్థితి మరింత పుష్కలం కాగలదని భారత ఆహార వాణిజ్య సంస్థ భావిస్తున్నది.

అక్టోబర్ 31 వ తేదీ నాటికి కనీసం 600 కోట్ల రూపాయల విలువగల ధాన్యాన్ని తాను సేకరించగలగానని అంచనా వేస్తున్నది.

ఈ మొత్తం, దాదాపు దేశం మొత్తం జాతీయ ఉత్పత్తిలో సుమారు 2.0 శాతం.

పంజాబ్, హర్యానాలలోనే రాబీ పంట కాలంలో నూరు కోట్ల రూపాయల విలువగల గోధుమలు కొనుగోలు జరగగలదని చెప్పబడుతుంది.

ఆహార హణీజ్య సంస్థ ధాన్యసేకరణవల్ల రైతుకు లాభదాయకమైన ధరలు లభించే అవకాశం కలిగిందని సంస్థ ప్రతినిధి ఒకరు విలేకరులతో చెప్పారు.

కళాశాలలో అడ్మిషన్లు

ప్రిన్సిపాల్‌కు పూర్తి అధికారం: సిండికేట్ నిర్ణయం

వాల్తేరు, జులై 6—ఆంధ్ర యూనివర్శిటీ, డిగ్రీ తరగతులలో విద్యార్థులను చేర్చుకునే విషయంలో పూర్తి అధికారాలు ఆయా కళాశాల ప్రిన్సిపాల్‌లకు ఉంటాయి.

జూన్ ఒకటవ తేదీన జరిగిన విశ్వవిద్యాలయం సిండికేటు సమావేశంలో పై విషయాన్ని చర్చించి ఆమోదించారు.

విద్యార్థులలో 60 శాతం మందిని కేవలం ప్రతిభ ననుసరించి, అంటే అంతకుముందు పరీక్షలో సంపాదించిన మార్కులననుసరించి చేర్చుకోవడం జరుగుతుంది.

షెడ్యూల్డు కులాలకు 14 శాతం, షెడ్యూల్డు తరగతులకు 14 శాతం సీట్లు రిజర్వు చేస్తారు.

బాలుర కళాశాలలో స్త్రీలను చేర్చుకునే అవకాశం ఉంటే వారికి 5 శాతం సీట్లు రిజర్వు చేస్తారు.

ఆటలలో నిపుణులు, ఎన్. సి. సి.కి సంబంధించిన వారికి రెండు శాతం సీట్లు ఉంటాయి.

ఉద్యోగుల పిల్లలు, దాతలకు సంబంధించినవారు, స్థానిక విద్యార్థుల మొదలైన వారి విషయంలో ప్రిన్సిపాల్‌కు కొన్నిప్రత్యేకాధికారాలు ఉంటాయి. పైన తెలియజేసిన రిజర్వుడు సీట్లలో ఏవైనా ఖాళీలు ఉంటే వాటిని కేవలం ప్రతిభ ప్రాతిపదికగా భర్తీ చేస్తారు.

అడ్మిషన్ల విషయంలో యాజమాన

కాలం, ఆకాశంఅంటే అర్థమేమిటి?

శ్రీ ఎన్. ఇన్నయ్య

కాలం, ఆకాశం అనేవి పారమార్థికాలని, జగత్తు అంతా వాటిలోనే వున్నదని ఒక వ్యక్తి భావించబడింది. వస్తువు ఏదైనా వుండడానికి చోటంటూ వుండాలిగదా అని సంప్రదాయతత్వపు నమ్మకం. కనుక జగత్తు ఆకాశంలో వున్నదన్నమాట. మరి ఆకాశం ఎందులో వున్నట్టు? ఇలా ప్రశ్నలు వేసుకుంటూ పోతే అనంత ప్రశ్నల పరంపరలోనే ఈ వాదన అంతమౌతుందిగాని, సరైన సమాధానం మాత్రం రాదు. పారమార్థిక ప్రబలంగావున్న రోజులలో న్యూటన్ సైతం ఈ నమ్మకాలకు మద్దతు నిచ్చాడు. మనం చూస్తున్న నక్షత్రాల వెనుక, దూరంగా, ఎక్కడో ఒక చోట స్థిరమైన పారమార్థిక వస్తువేదో వుండి వుంటుందని, మనం వున్న చోటునుంచి అది తెలుసుకోడం అసంభవమని న్యూటన్ అభిప్రాయం.

పారమార్థిక భావనలు పోగొట్టాలనే దృష్టితో కాలం, ప్రదేశం అనే వాటికి అసలు బాహ్యారూపమేదీలేదని, అవి కేవలం మనోజనితాలని ఇమ్మాన్యుయేల్ కాంట్ చెప్పాడు. కాంట్ కాలంనాటికి శాస్త్రీయాభివృద్ధి తగినంతగా లేనందున, ఇలాంటి అభిప్రాయానికి కాంట్‌ను విమర్శించి ప్రయోజనంలేదు. ఆయన భావాలు పట్టించుకుంటున్న శాస్త్రజ్ఞు డెవరూ లేరు నేడు.

కాలం, ఆకాశం (ప్రదేశం) గురించి కామ్యూల్ అలెగ్జాండర్ అనే తత్వవేత్త వెలిబుచ్చిన అభిప్రాయాలు కొంత ప్రభావాన్ని చూపెట్టాయి. ఆయన 20 వ శతాబ్దం వాడు కావడం కొంత కారణం. ఆయన భావాలన్నీ అదిభౌతికాలని ఆయనే చెప్పుచున్నాడు. దీనితో, ఏమి చెప్పినా ఋజువు చేసే బాధ్యత నుంచి తప్పుతున్నాడన్నమాట. కాని అలెగ్జాండర్ వాదనలో సాపేక్షతా సిద్ధాంత ప్రభావం బాగా కనిపిస్తుంది కనుక పరిశీలనార్థంగా స్వీకరించదమైనది.

అలెగ్జాండర్ తత్వాన్ననుసరించి అన్నింటికీ మూలం కాలం, ప్రదేశమూనూ, వాటి నుంచే జగత్తంతా ఆవిర్భవిస్తున్నది. బట్టనుంచి కోటు తయారుచేసినా కోటునే బట్ట అనన్నట్టే కాలం ప్రదేశంనుంచి జగత్తు ఆ విర్భవిస్తున్న జగత్‌కాలం ప్రదేశం మాత్రంకాదని అలెగ్జాండర్‌వాదన. ఈవాదనలోని వైపరీత్యం విస్మరించాడాయన కోట్లు బట్టలో భాగమేకదా! అలాగే జగత్తు కాలం ప్రదేశంలో భాగం కావాలి. కాదు.

అలెగ్జాండర్ కాలం - ప్రదేశానికి ప్రాపంచికవునికిలేదు. అదికేవలతలనం మాత్రమే నట కాలం ప్రదేశానికి వునికిలేకున్నా, వునికినంతటిని కలిపిచూస్తే మాత్రం కాలం ప్రదేశం అట. ఈవాదనలు గందరగోళానికి పరాకాష్ట. కాలం ప్రదేశం అనేవి పారమార్థికాలుగా భావించాడు అలెగ్జాండర్. కాని, అందులో పదార్థాలున్నాయన్న ప్రపంచ సత్యాన్ని తొలగించలేకపోయాడు. చలనంకూడా సాపేక్షతా సిద్ధాంతం చెప్పే చలనం కాదన్నాడు. భౌతికమే కాని కాలం - ప్రదేశం భౌతిక వస్తువుల నెలా ఆవిర్భవింప జేస్తుంది? అలెగ్జాండర్ పదాలతో ఆడుకున్నాడు. ఆ పదాల సవ్వడి గందరగోళానికి దారితీసింది. కాని ఋజువుకు నిలబడని వాదనే అది. అలాంటి తత్వానికీ, కవిత్వానికీ తేడా ఏమిటి? అలెగ్జాండర్ వాదనకు విజ్ఞానం అన్వయించే వాదననే మిగిలిన పారమార్థిక తత్వవేత్తలకు కూడా అన్వయింపవచ్చు.

ఐన్‌స్టీన్ విశిష్టత

కాలం - ప్రదేశం (ఆకాశం) అనే మాటకు మొదటిసారిగా అర్థాన్నిచ్చిన ఖ్యాతి ఐన్‌స్టీన్‌ది. తన సాపేక్షతా సిద్ధాంతంలో ఈసమస్యను పరిష్కరించాడు. అతనికిఉపకరించిన శాస్త్రీయ పురోగమనం కొంత ప్రస్తావిస్తేగాని సాపేక్షతా సిద్ధాంతానికి రాజాలం.

సర్వాంతర్యామిగా వుంటుందని భావించబడిన ఈథర్‌ను ఆధునిక విజ్ఞానశాస్త్రం త్రోసి రాజన్నది. మైకల్‌సన్, మోర్లే అనే శాస్త్రజ్ఞు లిరువురు ఈథర్‌లో ప్రయాణం చేసే భూమిగమన వేగాన్ని కనుగొనటానికి పరిశోధన జరుపగా, ఈథర్‌వంటి పదార్థం యేమీ లేదనేది తేలింది. ఈ ఫలితాల నాధారంగా ఆకుంచన ప్రతిపాదన చేశాడు ఫిట్జరాల్డ్. విద్యుత్ క్షేత్రంలో స్పందనలన్నీ అన్ని దిక్కులకు కాంతివేగంతో ప్రసరిస్తాయని మాక్స్‌వెల్ చెప్పాడు.

మాక్స్‌వెల్ చెప్పే శక్తిరేఖలు, మింకోవిస్కీచెప్పిన ప్రపంచరేఖలు ఒకటేనన్నదే తర్వాత తేలింది. విద్యుదయస్కాంత తరంగాల వేగపు పరిమితిని మాక్స్‌వెల్ అంతనా చేశాడు. ఇదంతా ఐన్‌స్టీన్‌కు ఉపకరించిన విజ్ఞానం.

ఇక రేఖాగణితంలో యూక్లిడ్‌ను కాదని, తద్భిన్నమైన రేఖాగణితాన్ని జర్మనీలో గాస్, హంగరీలో బొల్యాయ్, రష్యాలో లాబోవిస్కీ పెంపొందించారు. కాని, ఐన్‌స్టీన్ మాత్రం రేమాన్ అనే గణిత శాస్త్రజ్ఞుని రేఖాగణితాధారంగానే అంచనాలు వేస్తే, ఫలితాలు సరిగా వచ్చాయి. అంతరహితమై పరిమితంగా వుండే రేఖా గణితాన్ని రేమాన్ పెంపొందించాడు. యూక్లిడ్‌కు భిన్నమైన ఈరేఖాగణితమే ఐన్‌స్టీన్ అంతరాళభావనలో భౌతిక సత్యాన్ని ప్రవేశపెట్టేందుకు అస్కారం యిచ్చింది.

ఒక వస్తువు వుపరితలంపై గల పదార్థాన్ననుసరించి ఆ వస్తువు చుట్టూ వుండే రేఖలు వంగి వుంటాయని, ఆ వస్తువుకు సమీపంగా ప్రయాణంచేసే వస్తువుల దారి కూడా వంగుతుందని. ఆదారిలో ప్రయాణించే వస్తువు గమనంలో వక్రత రావడాన్ని వస్తువు ఆకర్షణగా న్యూటన్ అన్వయించాడు. కాని, అది ఏ శక్తి ప్రభావమూ కాదు. ఐన్‌స్టీన్‌ను అనుసరించి ఆకాశం (ప్రదేశం) అనేది భౌతిక సత్యమే, ఈ ఆకాశం మూడు కొలతలలో విస్తరించివుంటుంది. భౌతిక సత్యంగా వుండడమే ఆకాశం. భౌతిక సత్యాన్ని తీసేస్తే ఆకాశానికి అర్థంలేదు. ఆకాశం అంటే యేదీ లేక పోవడంకాదు.

వస్తువు వునికిని తత్వంలో సత్ అన్నారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని అనుసరించి స్థాణువుగా, జడంగా, అచేతనంగా వుండే వస్తువేదీ లేదు. వస్తువు ఎల్లప్పుడూ మార్పులోనే వుంటుంది. ఈ వస్తువు మార్పును కొలవడానికి కాలం వాహకం. ఇది నాలుగవ కొలత.

ఆకాశాన్ని కొలవడానికి మూడు కొలతలూ, అందలి మార్పును కొలవడానికి కాలం అనే నాలుగవ కొలత వున్నాయి. ఈ కొలతలు విడదీయరానివి. మార్పు లేని వస్తువు వున్నదనేది వాస్తవంగాను, తార్కికంగాను అనూహ్యం. అనూహ్యమైనదానికి వునికి వుండదు. మార్పులేని భౌతిక సత్యం ఇలాంటిదే.

సాపేక్షతా సిద్ధాంతాన్ని అనుసరించి కాలం, ఆకాశమే వునికి, మార్పులు.

తత్వశాస్త్రం ఇన్నాళ్లుగా చర్చించినా, పరిష్కరించలేని సమస్యను ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఋజువులతో సహా వివరించింది. కనుక అంగీకరించక తప్పదు. విజ్ఞాన శాస్త్రం కేవలం భౌతికమైన కాలం-ఆకాశాలనే చెప్పిందిగాని అంతకు మించి ఏమీ చెప్పకుండక పోయిందనడం ఓటమిని అంగీకరించక చెప్పే మాటలే.



బైలదిల్లరైలు మార్గం.

కాకిరాయి ఎగుమతిలో విశాఖపట్నం ప్రాధాన్యం

మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలో ఎప్పటికాలంనాడు అదివాసులు కొండడు. ఎద్దు మూపురం ఆకారంలో కన్పించిన కొండల వరుసను చూచి "బైలదిళ్ళ" అని నామకరణం చేసినప్పుడు, 500 సంవత్సరాలపాటు త్రవ్వి తీయడానికి చాలినంత 300 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం అక్కడ లభించగలదని, ఆ కొండలు "బంగారు పాత్ర" కాగలవని ఎన్నడూ ఊహించి వుండరు.

ఆమాటకువస్తే 1899లోఇక్కడఈఖనిజం ఉన్నట్టు కనిపెట్టిన భూగర్భ శాస్త్రజ్ఞుడు పి. ఎన్. బోస్ కాని - దరిమిలా 1935లో భారత భూగర్భ పరిశోధన సంస్థ తాలూకు బ్రిటిష్ నిపుణు డొకరు కాని-అతి ప్రశస్తమైన ఇనుప ఖనిజాన్ని 66 శాతం లోహం ఇక్కడ కనిపెట్టినందువల్ల, ఉత్తరోత్తరా జపాన్‌లో ఉక్కు తయారీకి సంబంధించిన నిపుణులు యావన్మందికి బైలదిళ్ల అనే పేరు చిరపరిచితం కాగలదని ఊహించి ఉండరు.

ఇది ఎలా జరిగింది అంటే, అదంతా ఒక వింత గాథ,

రెండవ ప్రపంచ యుద్ధం మూలంగా జపాన్‌లో పరిశ్రమలన్నీ ధ్వంసమైపోయినాయి, వాటిని ఎలాగైనాసరే పునర్నిర్మించాలన్న పట్టుదలతో అక్కడి ఉక్కు పరిశ్రమ తాలూకునిపుణులు ప్రపంచంలోఎక్కడెక్కడ ఏయే లోహాలు ఏపాటి లభ్యమయ్యేదీ తెలియనేనే సాహిత్యాన్ని మథించారు, బైలదిళ్లలో లభించే ఇనుప ఖనిజం పట్ల తమ దృష్టిని కేంద్రీకరించారు. ఈ ఖనిజాన్ని కొనుక్కునే విషయమై భారత ప్రభుత్వంలో సంప్రతింపులు జరుపుకునే ముందు, జపాన్‌కు చెందిన 20 మంది నిపుణులు బైలదిళ్ల కొండల ప్రాంతానికి పరిశీలనార్థ యాత్ర చేశారు. ఇది జరిగి పూర్తిగా ఒక దశాబ్దం కాలేదు.

ఇక ఈనాడు భారతీయ ఇంజనీరు ఆ కొండను త్రవ్వి సాలీనా 20 లక్షల టన్నులు ఖనిజాన్ని జపాన్‌కు ఎగుమతి చేస్తున్నారు. 1972 నాటికి సాలీనా కోటి ఇరవై లక్షల టన్నుల సరుకు ఎగుమతి కాగలదని అంచనా. విశాఖపట్టణం రేవును అభివృద్ధి పరచడం, ఖనిజాన్ని ఓడలలోకి ఎక్కించేందుకు తగిన యంత్రాలను అక్కడ నెలకొల్పడం, బస్తర్ జిల్లాలోని కిరాండుల్ నుంచి కొత్తవలస వరకు 448 కిలోమీటర్ల దూరం బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని నిర్మించడంవంటి అనేక ఏర్పాట్లవల్ల ఇంత అభివృద్ధి సాధ్యపడింది.

దాదాపు ఒక సంవత్సరం క్రితం ఈ రైలుమార్గం వాడకంలోకి రావడంతో బైలదిళ్ళ కొండలలో కార్మికులు చేతితో ఏరి పోగుచేసే రకం ఖనిజాన్ని రేవుకు రవాణా చేసి జపాన్‌కు ఓడలద్వారా పంపడానికి వీలవుతున్నది. ఈ మొత్తం ప్రాజెక్టుకు 23 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా, మిగతా చోట్ల ఖనిజం కోసం విపరంగా పరిశీలన జరుగుతున్నది. ఇక్కడ మొత్తం 14 చోట్ల ఖనిజం లభ్యమవుతుందని తేల్చారు. ఒక్కొక్క చోటికి వరుస సంఖ్య గుర్తుగా వేశారు. వీటిలో చిట్టచివరి చోట త్రవ్వకానికి అవసరమయిన యంత్రాలను నడపడానికై ఈ యేడు మార్చి 18వ తేదీ నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా మొదలయింది. అప్పటి నుంచి రెండు వారాలలోగానే అమెరికాలో తయారైన భారీ రకం త్రవ్వకం యంత్రాలతో పెద్ద ఎత్తున పని ప్రారంభమయింది. అక్కడ త్రవ్విన పెద్ద పెద్ద రాళ్లను పగులకొట్టి తయారైన పరికరాల సహాయంతో అవతలకు చేరవేస్తారు. ఆ పెద్ద పెద్ద రాళ్లను కావలసిన పరిమాణానికి చితకగొట్టేందుకు జపాన్‌లో తయారైన యంత్రాలు రెండిటిని ఏర్పాటు చేశారు. వీటిలో ఒక్కొక్కటి గంటకు 3,000 టన్నుల బండరాళ్ళను చితకగొట్టగలవు. ఇలాంటి యంత్రాలు మరికొన్ని ఇంకా చిన్న ముక్కలుగా చేస్తాయి.

ఈ ముక్కలను, దానంతట అది ముందుకు జరిగిపోయే ఎట్కాపీద కుమ్మరించి 1.84 కిలోమీటర్ల దూరం పంపుతారు. వాటిని అక్కడ పరీక్షించి వేర్వేరు వర్గాలుగా విభజిస్తారు. అక్కడి నుంచి యంత్రాల సహాయంతో గంటకు అరేసి వ్యాగన్లకు నింపుతారు. ఒక్కొక్క వ్యాగనులోను 56 టన్నుల ఖనిజం చేరగానే, నింపే యంత్రం దానంతట అదే ఆగిపోతుంది. మరో ఖాళీ వ్యాగను అక్కడ వచ్చి నిలిచేదాకా

విశాఖపట్టణం రేవులో ఖనిజాన్ని ఓడలలోకి నింపేందుకు అవసరమైన యంత్రాలను నెలకొల్పడమూ, 55 కోట్ల రూపాయల ఖర్చులోకిరాండుల్-కొత్తవలస రైలు మార్గాన్ని నిర్మించడమూ, గొప్ప విశేషాలుగానే చెప్పుకోవాలి.

ఈ బైలదిళ్ళ ఇనుప ఖనిజంవల్ల, రాయల్టీల రూపంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి కొంత సొమ్ము లభిస్తుంది. విద్యుత్ సరఫరా ఛార్జీలుగా 20 లక్షల రూపాయలు చెల్లించడమవుతున్నది. రవాణా ఛార్జీలుగా రైల్వేలకు కొంత ముడుతున్నది, విశాఖపట్టణం రేవుకు సాలీనా చాలా ఆదాయం ఉంటున్నది. అనతి కాలంలోనే ఈ ఖనిజం మూలంగా భారత దేశానికి సాలీనా 30 కోట్ల రూపాయల విలువ మేరకు విదేశీ ద్రవ్యం లభించగలదు.

ఆదివారంనాడు హత్యలు అధిక సంఖ్యలో జరుగుతున్నవట

—నేర పరిశోధకశాఖ దర్యాప్తులో వెల్లడి

న్యూఢిల్లీ, జులై 7—

వారం మొత్తంమీద ఇతర రోజులకన్న, ఆదివారంనాడు దేశంలో హత్యలు ఎక్కువ జరుగుతున్నట్టు హత్యలపై కేంద్ర నేరపరిశోధక శాఖవారు జరిపిన దరియాప్తు సర్వే వల్ల తెలిసింది.

ఢిల్లీ నగరాన్ని ప్రధాన ఉదాహరణగా తీసుకుని జరిపిన ఈ దరియాప్తు సర్వేలో 1963లో జరిగిన మొత్తం 33 హత్యలలో 18 ఆదివారాలనాడు జరిగినాయని, మిగిలినవి తతిమా వారాలలో జరిగినట్టు తెలిసింది.

ఆఫీసులలోను, కర్మాగారాలలోను, తదితర సంస్థలలో కాయ కష్టం చేసేవారు హత్యలపై పథకాలు వేసుకునేందుకు ఆదివారాలే అనుకూలమై వుండవచ్చని దరియాప్తుదారులు భావిస్తున్నారు.

హత్యలకు అనువైన స్థలం ఇల్లు. అయితే పూర్వపథకం ప్రకారం జరిపే హత్యలకు నిర్దిష్టమైన చోట్లు వుంటాయి. సామాన్యంగా నగర పొలిమేరల్లో జరుగుతాయని పరిశోధనల సారాంశం.

బాకుగాని, రత్తిగాని ఎక్కువగా హత్యలలోఉపయోగించే ఆయుధాలనితెలుస్తున్నవి.

సామాన్యంగా హత్యలు ఒక వ్యక్తి పథకం వలననే జరుగుతాయని, ఒకరిని మించి వదుగురి కుట్ర వుంటే హత్యాసంకల్పాలు ద్వేషాలు పెచ్చరిల్లుతాయని తెలుస్తున్నది.

లైంగిక సంబంధమైన అంశాలు, వ్యక్తిగత ద్వేషాలు, తగాదాలు హత్యలకు ప్రధాన కారణాలని దరియాప్తు పాఠం.

హతులు సామాన్యంగా 16 నుంచి 30 సంవత్సరాల వయస్సువారని తెలుస్తున్నది.

నేరస్తులలో సామాన్యంగా పురుషులు 22 నుండి 30 స్త్రీలలో 31-40 నేరలకు పాల్పడే అవకాశం వుందని అర్థమౌతుంది.

స్త్రీ హత్యల విషయంలో ఈర్ష్య, 'నెఱ్ఱ' ప్రధాన కారణాలని భావించడం జరిగింది.

అయితే పేదరికం కూడా హత్యలకు ప్రధాన కారణంగా చెప్పబడుతున్నది.

నేరస్తులలో 27 శాతం మాజీ నేరస్తులే నని దరియాప్తులో తేలింది.

పాము తెచ్చిన ప్రమాదం

ట్రక్కు బోల్తాపడి అయిదుగురి మృతి

రామ్‌పూర్, జులై 7— ట్రక్కులోకి పెద్ద పాము ప్రవేశించడం మూలంగా రామ్‌పూర్-నైనిటాల్ రోడ్డుపై గత బుధవారం నాడు తీవ్రమైన ప్రమాదం జరిగి అయిదుగురు మరణించారు.

ట్రక్ డ్రైవరు, స్టీరింగ్‌చక్రం వద్దకు పాము రావడంచూచి, భయపడడంతో స్టీరింగ్ అతని స్వాధీనం తప్పిపోయింది. దానితో ట్రక్కు తలక్రిందులై ప్రక్కన వర్షపునీటిలో నిండి వున్న కాలవలో పడిపోవడం మూలంగా అందులో ఉన్న అయిదుగురు మరణించారు.

ఆ అయిదుగురు ఒకే కుటుంబానికి చెందినవారు వారంతా వాహ్యాళికి బయలుదేరారు.

జాతీయ కార్మిక సంఘం

వచ్చే మార్చినాటికి నివేదిక సమర్పించగలదట

భోపాల్, జులై 7 — వచ్చే మార్చి నెలాఖరు నాటికి జాతీయ కార్మిక సంఘం తన కడపటి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తూ సలహాలను కూడా ఇవ్వగలదని సంఘ అధ్యక్షులు శ్రీ గజేంద్ర గడ్కర్ నేడిక్కడ అన్నారు.

కార్మిక సంఘాలు, యజమానుల సాక్ష్యాలను సేకరించి ఈ కార్మిక సంఘం తన పనిని ముగించింది.

కార్మిక సంఘాలను గుర్తించడానికి వలసిన అర్హతలపై వివిధ అభిప్రాయాలు వున్నట్టు ఈ సంఘం కనుగొన్నదని అదుపు అన్నారు.

విజయవాడలో శ్రీ కె. రోశయ్యకు సన్మానం

శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 7— శ్రీ కొణిజేటి రోశయ్య శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంలో విజయవాడ కాఫీ, రిఫైయిల్ కిరాణా జనరల్ మర్చంట్సు అసోసియేషన్ ఆధ్వర్యాన నేటి ఉదయం ఇక్కడ గాంధి నగరం యన్. కె. పి. వి. వి. హిందు హైస్కూలులో అభినందన సభ జరిగినది.

సమావేశమునకు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ శ్రీ రోశయ్య విద్యార్థి దశ వదలిపెట్టి వాణిజ్యరంగంలో చేరి అనన్యమైన కృషి చేశారని అన్నారు. వర్తకుల క్లిష్ట సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నం చేయగలరని తాము ఆశిస్తున్నామని అన్నారు.

శాసనమండలికి అధిక సంఖ్యాకమైన ఓట్లతో ఎన్నికకావడం, వాణిజ్యరంగంలోని వారు సంతోషించదగిన విషయమని, అది వర్తకులకు విజయ సూచకముగా భావించవలసి వున్నదని ఆయన తెలియచేశారు.

అమ్మకపుపన్ను ఎత్తడం, ఆహారకల్తీ నిరోధక చట్టంలోని అవకతవకలను కూడా సరిచేయుటకు కృషి చేయాలని అన్నారు.

శ్రీ రోశయ్య ఉన్నత పదవులను అధిరోహించి వర్తక లోకానికి, దేశాభ్యుదయానికి పాటుపడాలని శ్రీ సుబ్బారావు అభినందించారు.

తొలుత పట్టణంలోని వివిధ వర్తక సంఘాల ప్రతినిధులు శ్రీ రోశయ్యకు పుష్పమాలలు సమర్పించి అభినందించారు.

సంఘ కార్యదర్శి శ్రీ కొణిజేటి వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు గుడివాడ పేర్రాజు, కె.రామనాథం పేర్ల వెంకటనారాయణ, పల్లిపోతు రామబ్రహ్మం, అంపాటి సాంబశివరావు కొణిజేటి వెంకటేశ్వరరావు ప్రభృతులు శ్రీ రోశయ్యను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ రోశయ్య తమకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వర్తించేందుకు సన్మాన కార్యక్రమాలు ఉపకరిస్తాయని అన్నారు. వర్తక లోకానికి పనిచేసే కార్యకర్తగా, ఈ సన్మానాన్ని స్వీకరిస్తున్నానని న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా వ్యవహరిస్తానని ఆయన అన్నారు.

వర్తకులపట్ల ప్రభుత్వానికి ఏవగింపు కలదని అన్నారు. వర్తకుల చారిత్రక, ఔన్నత్యాలను, ప్రభుత్వానికి నివేదించి గౌరవ ప్రపత్తులను పెంపొందించడానికి కృషి చేయగలనని ఆయన తెలియచేశారు.

ఇతురుప్ దీవిపై జపాన్ హక్కు

రష్యా నిరసన

మాస్కో, జులై 7— ఇటీవల కురైల్స్‌లో జరిగిన విమానప్రమాద సందర్భంలో ఇతురుప్ దీవి తమకు చెందినదని జపాన్ చేసిన పునరుద్ఘాటనపై జపాన్ ప్రభుత్వాన్ని, విదేశాంగశాఖ పత్రిక విభాగాధిపతి శ్రీ పూజి వారాను సోవియెట్ పత్రిక "ఇజ్వెస్తియా" తీవ్రంగా విమర్శించింది.

దక్షిణ కురైల్స్‌లో ఇతురుప్ దీవి ఒకటి, అక్కడే ఇటీవల సైనికదళం గల ఒక అమెరికన్ విమానం జపాన్ పోతూంటే బలవంతంగా దించడం జరిగింది. ఈ కురైల్స్ దీవుల సమస్యలో 1945 లో జపాన్ ఓడిపోయిన తరువాత రష్యా స్వాధీనపరచుకున్నది.

పాత మంత్రివర్గాలు చేబట్టిన పథకాలు

రాజకీయ పక్షాలు ఒప్పందానికి రావాలని పంజాబ్ మంత్రి సూచన

పనాజీ, జులై 7— ప్రజా సంక్షేమానికి ఒక రాష్ట్రంలో మంత్రివర్గం చేపట్టిన పథకాన్ని దాని తర్వాత పచ్చే మంత్రివర్గాలు కూడా అమలు జరపాలని దేశంలోని రాజకీయ పార్టీలన్నీ కలిసి ఒక ప్రకటన చేయాలని పంజాబ్ ఆర్థిక మంత్రి డాక్టర్ జగజిత్ సింగ్ నేడిక్కడ సూచించారు.

మూడు రోజులపాటు గోవాలో పర్యటించిన పిదప ఆయన పత్రికలవారితో ప్రసంగిస్తూ, ఇది జరగకపోతే అభివృద్ధి జరగదని స్పష్టం చేశారు.

పంజాబ్‌లోని గిల్ మంత్రివర్గం పరిస్థితిని గురించి ప్రశ్నించగా, అది సుస్థిరంగానే వున్నదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ నాయకత్వం పరిణతానుభవం కలిగినట్టిదని, ఒక సరియైన రాష్ట్ర భవిష్యత్తును అందించ విసాగిన రాజకీయపక్షాల దయ క్షీణిస్తాయని ఎదిలిపెట్టజాలరని ఆయన అన్నారు.

ఆంధ్ర యూనివర్శిటీకి డాక్టర్ వి. ఎస్. కృష్ణ సేవలు

(ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణాలయాన్ని. డాక్టర్ వి. ఎస్. కృష్ణ పేరులో పిలుస్తున్న సందర్భంలో వారి పదవీకాలపు సేవలను, గ్రంథాలయ వివరాలను తెలియపరిచేందుకు ఈ వ్యాసం ఉద్దేశింపబడింది.)

తెలుగువారు తమ ప్రజ్ఞా ప్రాభవాలను పెంచుకొని కీర్తి ప్రతిష్ఠలను నలుదిక్కుల చెదజల్లడానికి తోడ్పడిన సంస్థలలో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు అగ్రగణ్యమైనది. అదృష్టవశాత్తు ఈ సంస్థను అసాధారణ మేధాసంపత్తి, కార్యదక్ష, దీక్షగల విద్యావంతులు ఉపాధ్యక్షులుగా లభించడంతో దీని ప్రభావం మరింత యినుమడించడానికి తోడ్పడింది

ప్రస్తుత ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.ఆర్. శ్రీనివాసయ్యంగార్ చెప్పినట్లు డాక్టరు వి. ఆర్, రెడ్డి, డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ గారలు విశ్వవిద్యాలయాన్ని రూపొందిస్తే విశ్వవిద్యాలయంచే రూపొందించబడిన డాక్టరు వి. ఎస్. కృష్ణ. తన హయాంలో యీ పరివర్తనను భారతదేశంలోనే తలమానికంగా నిర్వహించారు. ఈ మాటలలో ఎంతో సత్యం వుంది. వాస్తవానికి డాక్టరు కృష్ణ పదవీ కాలంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి విద్యారంగంలో ప్రత్యేక ప్రతిపత్తి, సమున్నత గౌరవం వచ్చింది. అందుచేత వారి సేవలకు చెరగని గుర్తుగా విద్యాలయంలోని ఉన్నత విభాగమైన గ్రంథాలయానికి డాక్టరు వి. ఎస్. కృష్ణ మెమోరియల్ లైబ్రరీ అని నామకరణం చేయడమేగాక గ్రంథాలయ భవనముందు డాక్టరు కృష్ణగారి క్రాస్య విగ్రహాన్ని ప్రతిష్ఠాపనచేసి, విద్యాలయ ప్రాంగణంలోని ప్రతివ్యక్తికి వారి ప్రతిమకనులముందం చేట్టు చేశారు. ఈ సందర్భంలో వారి జీవితవిశేషాలు, గ్రంథాలయ ప్రగతిని గురించి తెలుసుకోవడం అప్రస్తుతంకాదు.

డాక్టరు వాసిరెడ్డి శ్రీకృష్ణ ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో చేయని ఉద్యోగమంటూ లేదు ఆర్థిక శాస్త్రంలో ఉపన్యాసకులుగా ప్రవేశించి, రీడరుగా, హాస్టలు వార్డెన్‌గా, ప్రిన్సిపాల్‌గా, ప్రొఫెసర్‌గా, వైస్-ఛాన్సలర్‌గా 1932-1957 సంవత్సరాల కాలంలో పనిజేసి ఈ విద్యాలయాన్ని ఎన్నో విధాల అభివృద్ధి చేశారు.

డాక్టరు కృష్ణ 1902 సంవత్సరంలో తెనాలి తాలూకా, పెదపారెం గ్రామంలో సంపన్నమయిన కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం గుంటూరులో పూర్తి చేసుకొని మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరయ్యే నిమిత్తం లండన్‌కు వెళ్ళారు. ఆ తరువాత ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయంలో ప్రవేశించి రాజకీయ శాస్త్రం, తత్వశాస్త్రం, ఆర్థిక శాస్త్రాలను అధ్యయనం చేస్తూ అదనపు విద్వాంసుల మొప్పు పొందారు. వారి సమున్నత ప్రవర్తన, సౌమ్యత ఆక్సుఫర్డ్‌లో అనేక మంది మిత్రులను సంపాదించి పెట్టింది.

ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చాక డాక్టరు కృష్ణ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కొంతకాలం పనిచేశారు. కాని నిరంతరం టేబిల్ ముందు కూర్చొని పనిచేయడం ఇష్టంలేక ఆ ఉద్యోగానికి తిలోదకాలిచ్చినాటి అవిభక్త మద్రాస్ రాష్ట్రంలో శాసనసభా నాయకులుగా నున్న బొబ్బిలి రాజా అంతరంగిక కార్యదర్శిగా వున్నారు. అప్పుడు వారికి ప్రజల మనస్తత్వాలను, ప్రవృత్తులను కూలంకషంగా అర్థం చేసుకోడానికి తోడ్పడింది.

ఆ తర్వాత రాజాగారికి సలాం కొట్టేసి, కొలిపారిగా 1932 సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యా ప్రాంగణంలోకి అర్థిక శాస్త్ర ఉపన్యాసకులుగా ప్రవేశించారు. అర్థిక శాస్త్రాన్ని మాతన దృక్పథంతో బోధించి, అందులో సిద్ధాంతరీత్యా గల క్లిష్టతను సులోధకం చేసి అందరి మన్ననలకు పాత్రులయినారు. దీనికి తోడుగా హాస్టల్ వార్డెన్‌గా ఉంటూ విద్యార్థిలోకానికి ఎంతో సన్నిహితులయ్యారు.

ఏదవ అర్థికశాస్త్రంలో పరిశోధన చేయడానికి వియన్నా వెళ్ళారు. వారి పరిశోధక వ్యాసం నేటికీ అర్థికశాస్త్రంలో విశేష ప్రామాణ్యత కలిగివున్నది. వియన్నాలో ఉన్న కాలంలో వారికి నేతాజీ సుభాస్‌చంద్ర బోస్‌తో సన్నిహిత సంబంధం ఏర్పడింది.

శ్రీ తెలగా వెంకటప్పయ్య

మరల వారు తిరిగివచ్చాక డాక్టరు కృష్ణ అర్థికశాఖలో రీడర్‌గా నియమితులై, ఆ తర్వాత రిజిస్ట్రారుగా (1939-42) ఎన్నుకోబడ్డారు. ఆకాలంలో వారు విశ్వవిద్యాలయ కార్యవిధానాన్ని ఒక క్రమబద్ధమయిన పద్ధతిలో తీర్చిదిద్దారు. విశాఖపట్నం జిల్లా బోర్డువారి సహకారంలో అర్థికశాస్త్రంలో ఆచార్య పదవి ఏర్పరచినప్పుడు డాక్టరు కృష్ణ తొలిసారిగా ఆ పదవిలో నియమితులయ్యారు. అధ్యయన, అధ్యాపకవారి జీవితధ్యేయం కావడంలో వారి పదవిలో ఎంతో రాణించారు.

వారి శక్తి సామర్థ్యాలను గమనించి వారిని 1947 సం॥లో ఆంధ్ర విశ్వవిద్యాలయకళాశాలకు ప్రిన్సిపాల్‌గానియమించడం జరిగింది. 1949 సం॥లో అప్పుడు ఉపాధ్యక్షులుగా ఉన్న డాక్టర్ సి.ఆర్. రెడ్డిగారు కొంది కాలంపాటు మైసూరులో ఉండవలసి వుండగా, ఆ కాలంలో డాక్టర్ కృష్ణ ఆ పదవిని ఎంతో సమర్థవంతంగా నిర్వహించి భవిష్యత్తుకు సుందరమైన సోపానాలు వేసుకున్నారు. అందరూ ఆశించినట్టుగానే డాక్టర్ రెడ్డి ఉపాధ్యక్షపదవిని విరమణ చేశాక, 1949 సంవత్సరంలో డాక్టర్ కృష్ణ ఏకగ్రీవంగా ఆపదవికి అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు. అనంతరం మరి రెండు పర్యాయాలు 1952, 1956 సంవత్సరాలలోకూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కొత్త చట్టంప్రకారం నాలుగవసారి 1959 లో మరల ప్రభుత్వంచే ఉపాధ్యక్షులుగా నియమింపబడి మొత్తం 11సంవత్సరాలపాటు ఆ సమున్నత పదవిని సమర్థత రీతిలో నిర్వహించారు.

డాక్టర్ కృష్ణగారి పదవీ కాలంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అనేకరీతుల అభివృద్ధి గాంచింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మొదలైనవారి సహకారంతో. ర

శ్రీకాకుళం జిల్లా ప్రత్యేక కళగా "భామా కలాపం"

—నాట్యాచార్యుని అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, జులై 7— శ్రీకాకుళం జిల్లా "భామాకలాపం" గొప్ప కళాత్మకం. ఇటువంటి కళను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదో అర్థం కాకుండా వున్నది" అని కూచిపూడి లక్ష్మి అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీ వెంపటి చినసత్యం ఇటీవల శ్రీకాకుళం జిల్లా సిగతాం గ్రామంలో జరిగిన తమ సన్మానసభలో అభిభాషించారు.

సభకు జిల్లాలోని ఎలువురు పెద్దలు, సుమారు అయిదు వేలమంది ప్రేక్షకులు హాజరయారు.

జిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ టి. ప్రభాకరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జె. వి. రమణమూర్తి స్వాగతం పలికారు. శ్రీ టి. వి. శివరావు సభను ప్రారంభించారు.

"శ్రీకాకుళం జిల్లాలోని "భామాకలాపం" ఆంధ్రుల ప్రత్యేక కళ. ఈ కళను వృత్తిగా పెట్టుకొని జిల్లాలో అనేక కుటుంబాల వారు జీవించేవారు, ఈనాడు ఈ కళకు తగిన ప్రోత్సాహం లేక క్షీణించిపోతున్నది. ప్రభుత్వం, సంగీత, నాటక అకాడమీవారు ఈ కళను అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించడానికి పూనుకోవాలి" అని శ్రీ శివరావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వెంపటి చిన సత్యం తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ "నేను "భామా కలాపం" లో సిద్ధహస్తులైన శ్రీ దూడల శంకరయ్యగారి "భామాకలాపం" చూచాను. ఆయన లయబ్రహ్మ, అది లయ బద్ధమైన అద్భుతకళ. ఆంధ్రుల కళాఖండం. ఇటువంటి కళను ఉద్ధీపనం చెయ్యాలి.

"ప్రభుత్వం సహకరిస్తే ఇక్కడ పాఠశాలను స్థాపించి శ్రీ శంకరయ్యగారి ఆచార్యత్వం కింద శ్రీకాకుళం జిల్లా "భామాకలాపం"కళను సంస్కరించి. వారి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కళను అభివృద్ధిపరచి పెక్కుమంది కళాకారులను తయారు చేయడానికి అవకాశం వుంటుంది" అని ఆయన అన్నారు.

సుప్రసిద్ధ కూచిపూడి నర్తకి కుమారి రత్నపాప తమ గురువుగారికి సిగతాంలో జరిపించిన సన్మానానికి కృతజ్ఞతలను చెప్పారు.

వింజమూరి సోదరీమణులు శ్రీమతులు అనసూయ, సీతాదేవి, గాయని కుమారిసుమిత్ర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ జె. వి. రమణమూర్తి వందన సమర్పణం చేశారు.

పల్లెలు - బస్తీలు

శ్రీకాకుళం : సుప్రసిద్ధ కూచిపూడి నర్తకి కుమారి రత్నపాపకు శ్రీకాకుళం దోటరీ క్లబ్బువారు ఇటీవల సన్మానం చేశారు. కుమారి రత్నపాపను ఆశీర్వదిస్తూ శ్రీ తిమ్మరాజు వెంకట శివరావు సన్మాన పత్రం సమర్పించారు.

పరుచూరు : ఇటీవల బాపట్ల తాలూకా పరుచూరులో ఫ్రెండ్స్ ఆర్ట్స్ అకాడమివారు "సటనాలయం" నాటకాన్ని ప్రదర్శించారు. దీనిలో సర్వశ్రీ కె. మాణిక్యారావు, పి. హెచ్. వెంకటేశ్వర్లు, కె. రామచంద్రరావు, వి. హరిప్రసాదరావు చిరంజీవి కె. నిర్మల తదితరులు నటించారు.

హైదరాబాద్ : "యువవాణి" లిఖిత మాస పత్రిక ప్రథమ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడి శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగినది.

జాండ్రపేట : గుంటూరుజిల్లా జాండ్రపేటలోని భట్ట వీరన్న, వీరక నాగయ్య హైస్కూలు ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. పాఠశాల విద్యార్థి నాయకుడుగా భట్ట సత్యమూర్తి, పార్లమెంటు స్పీకరుగా వి. శ్రీనివాసరావు ప్రధాన మంత్రిగా పృథ్వి ప్రభాకరరావు ఎన్నికయ్యారు. ప్రధానమంత్రి తన మంత్రి వర్గంలోకి వి. నాగేశ్వరరావు, వీరక హిమవంతరావు, పి. వీరకరప్రసాదరావు, ఎస్. సంజీవరెడ్డి, పుల్లెల కృష్ణమూర్తి, వీరక లక్ష్మీబాయి, ఎస్. విజయకుమారి, బి. భారతిని చేర్చుకున్నారు.

తిరువూరు : ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు మేనేజింగు డైరెక్టరు శ్రీ మోవర్ల దత్తాత్రేయులు హరిత స్థిరణానికి ఇటీవల ఇక్కడి కోపరేటివ్ లేండ్ మార్టిగేజ్ బ్యాంకివారు తమ సంతాపాన్ని వెల్లడిస్తూ, ఆయన కుటుంబానికి తమ సానుభూతిని తెలుపుతూ తీర్మానించారు.

వరంగల్లు : కాళిదాస కళాసమితివారు శ్రీ భగవాన్ దర్శకత్వంలో "భయం" నాటకాన్ని శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్రకళా ప్రాంగణంలో ఇటీవల ప్రదర్శించారు. విశేషన్ కళాసమితివారు శ్రీ విరంజన్ దర్శకత్వాన "మారినమనసులు" నాటకాన్ని ఆర్ట్సు కళాశాల ఆడిటోరియంలో ప్రదర్శించారు.

ఆగమాచార్యకు నెల్లూరులో సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జులై 7— రాష్ట్రపతి బహుమతి గ్రహీత "వైయాకరణ పంచానన" ఆగమాచార్య శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులవారిని మొన్న ఇక్కడ నెల్లూరు జిల్లా అర్చక సంఘం వారు శ్రీ రంగనాథాలయంలో సన్మానించారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ పరకరాపు గురుక్కళ్ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీరంగనాథాలయ ధర్మకర్తలు, కార్యనిర్వహణోద్యోగి శ్రీ బి. సుబ్బారెడ్డి మంగళ వాయిద్యాలతో స్వాగతమిచ్చారు.

ఆహ్వాన సంఘం తరఫున శ్రీ రామాయణం కృష్ణానందశర్మసింహపురి చరిత్రలు ఉగ్గడించారు.

తిరుమల-తిరుపతి దేవస్థాన ప్రధానార్చకులు శ్రీమాన్ అర్చకం రామస్వామి దీక్షితులు శ్రీ భట్టాచార్యులు సంఘసేవను ఉగ్గడిస్తూ సభను ప్రారంభించారు.

అర్చక సంఘం తరఫున శ్రీమాన్ ఉదయగిరి వేంకట శేషాచార్యులు, వైభానస మండలి తరఫున శ్రీమాన్ నరసింహాచార్యులు, అవైద సంఘం తరఫున శ్రీ ముదివర్తి వేంకట సుబ్రహ్మణ్యం సన్మాన పత్రాలను సమర్పించారు. అర్చక సంఘంవారు జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ ఎం. బి. ఆర్. శాస్త్రి ద్వారా పట్టు పీతాంబరాలను సమర్పించారు. సంస్కృత కళాశాల పాలకవర్గంవారు శాలువతో సన్మానించారు.

వేద సంస్కృత కళాశాలాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఉదాలి సుబ్బరామశాస్త్రి, "సాహిత్య హారికులు" శ్రీ మదుపూరు కోదండ రామరెడ్డి, సర్వశ్రీ గుజ్జం వెంకటసుబ్బరామయ్య, విశ్వనాథ శ్రీశాలు, ఆకెళ్ళ అవధ్యశాస్త్రి అకిలి మల్లికార్జునయ్య, కె. వి. నరసింహాచార్యులు శ్రీ భట్టాచార్యులు పాండితీ ప్రతిభను ప్రస్తుతించారు.

శ్రీ భట్టాచార్యులు తమ సందేశం ఇచ్చారు.

శ్రీ యూదూరు వట్టాభిరామాచార్యులు అభినందనలతో సభ విజయవంతంగా ముగిసినది.

కిందటి సంవత్సరంనుంచి నేపాల్ జాతీయదాయం అయిదుశాతం పెరిగినట్టు ప్రధాని సూర్యబహదూర్‌ఛా వెల్లడించినట్టు భట్మండ్ వార్త.

విజయవాడలో సంగీత సద్గురుల ఆరాధనోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 7 —సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రులవారి 81 వ సంవత్సరపు వార్షికారాధనోత్సవాలు, పాడుపల్లి రామకృష్ణయ్య పంతులు 17 వ సంవత్సరపు వార్షికారాధనోత్సవాలు గతనెల 28వ తేదీ నుంచి ఈ నెల రెండవ తేదీవరకు ఇక్కడ శ్రీ దుర్గా కనకా సదనమున వారిశిష్యులచే జరుపబడ్డాయి.

ప్రారంభోత్సవంనాడు సంగీత సద్గురుల ఛాయాచిత్రాలను ఊరేగించారు.

ఆరాధనోత్సవాల సమయంలో నాదస్వర కచేరీలు, గ్రాత్ర కచేరీలు, వయొలిన్‌సోలో జరిగాయి.

అయిదు రోజుల్లోను 46 కార్యక్రమాలు నిర్వహించగా 150 మంది కళాకారులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా డి.ఎస్.ఓ.కు వీడ్కోలు

విజయవాడ, జులై 7— కృష్ణాజిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ ఎస్. బాలాజీసింగ్ ఇక్కడ నుంచి బదిలీఅయిన సందర్భంగా వీడ్కోలు. అస్థానే నియమింపబడిన శ్రీ టి. మునిరత్నంకుస్వాగతం మొన్నసాయంత్రం ఇక్కడి దుర్గాభవన్‌లో విజయవాడ దియ్యం వర్తకులు చెప్పారు.

సమావేశానికిస్థానిక శాసనసభ్యులు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

సంఘ అధ్యక్షులు శ్రీ పొట్టి సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ వరదా వెంకటేశ్వరరావు వర్తకుల సాధక బాధకాలను వివరించారు.

కొత్త డి.ఎస్.ఓ. శ్రీ మునిరత్నం సమాధానమిస్తూ, వర్తకులలో నైతికస్థాయి పెంపొందిననాడే వాణిజ్యం ద్విగుణీకృతంగా పెంపొందగలదని అన్నారు.

అమలాపురం సమితిలో వ్యవసాయ పునశ్చరణ తరగతులు

అమలాపురం, జులై 7— ఇటీవల రెండురోజులపాటు నిర్వహించిన వ్యవసాయ పునశ్చరణ తరగతులకు అమలాపురం సమితి కార్యాలయంలో బ్లాక్ డెవెలప్‌మెంటు ఇన్‌చార్జి శ్రీ మొహమ్మద్‌నూర్ ప్రారంభోత్సవం చేశారు.

గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామ సేవికలు, అభ్యుదయ రైతు యువకులు పాల్గొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను గురించి వక్తలు మాట్లాడారు.

పునశ్చరణ తరగతుల ముగింపు సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ డి. ఎస్. నాయుడు అధ్యక్షత వహించారు.

చీరాలలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్యకు సన్మానం జరిగినప్పటి చిత్రం

"దేశభక్తి కవిత"

గుంటూరు సాహితీ సదస్సులో ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 7—ఇటీవల ఇక్కడ జరిగిన సాహితీ సదస్సు సమావేశానికి డాక్టరు వై. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాల తత్వశాస్త్రోపన్యాసకులు శ్రీ ఎం. రాజగోపాలరావు స్వాగతం పలికారు.

డాక్టరు పి. దక్షిణామూర్తి "తెలుగులో దేశభక్తికవిత" అనే విషయం గురించి ప్రసంగించారు.

చెన్నాప్రగడ భానుమూర్తి, మంగిపూడి వెంకటశర్మ, చింతకుంట్ల లక్ష్మీనరసింహం, గురుజాడ అప్పారావు, రాయప్రోలు, గరిమెళ్ళ సత్యనారాయణ, త్రిపురనేని రామస్వామి, జాషువ, తుమ్మల సీతారామమూర్తి ప్రభృతులు తమ కవితా కుసుమాలలో దివ్యార్చనచేసి దేశభక్తిని, రాష్ట్రాభిమానాన్ని వెల్లడింపకొన్నారని అరుణ సోదాహరణగా వివరించారు.

"ఈనాడు భారతదేశాన్ని కుల, మత, భాష ప్రాంతీయ విభేదాలు పట్టి పీడిస్తున్నాయి. సర్వమాన క్షేమాభ్యుదయం లోపిస్తున్నది. పెడమార్గాన పయనిస్తున్న ప్రజలను, ప్రభుత్వాన్ని సన్మార్గపంథాలో నడిపించవలసిన గురుతర బాధ్యత నేటి కవులు. రవయితల భుజస్కంధాలమీద వున్నది తమ రచనలద్వారా సంఘాన్ని మేలుకొలిపి పునరుద్ధరించవలసిన అవశ్యకత ఎత్తైన వున్నది; ప్రజలలో నూతనోత్తేజాన్ని కలిగించి సమైక్యతను సాధించే రచనలద్వారా దేశ సేవ, భాషా సేవా చేయవలెనని నా ఆకాంక్ష" అని శ్రీ దక్షిణామూర్తి అభిభాషించారు.

పండిత గోపదేవ్ శాస్త్రి ప్రసంగిస్తూ, "ఒకప్పుడు దేశంలో వేదాలు విరివిగా ప్రచారంలో ఉండేవి. స్త్రీ, పురుష విభేదాలు లేకుండా ప్రజలందరు చదివేవారు. వేద ధర్మాలను అనుసరించేవారంతా వైదికులే. వేదాలలో భ్రమ, ప్రమాదాలకు తావు లేదు. తక్కువ విజ్ఞానంకలవారిలో మంత్రార్థాలను ప్రచారంచేసే నిమిత్తం బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులు అని వేద వ్యాఖ్యానాలు బయలుదేరాయి. అయితే, రాసురాసు వాటిని కూడా వేదాలని అన్నాడు. ఋషులు వ్రాసిన దర్శనాలు, పురాణాలు, ఇతిహాసాలు మొదలైన సాహిత్యం ఎంతో ఉన్నది. ప్రాచీన కాలంలో వైదిక సాహిత్యం ప్రచారంలో ఉండేది, పరమేశ్వరుని ఒక్కరినే ఉపాసించే వారు. ఈనాడు వున్న దేవతలకు వేదాలలో ఎక్కడా ప్రమాణం లేదు, ఈశ్వరుని స్థానంలో భిన్న భిన్న దేవతలను కల్పించారు" అన్నారు.

కార్యదర్శి శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు వందన సమర్పణం చేశారు.

నెల్లూరులో దొంగతనాలు

నేరస్తులకు జైలు

నెల్లూరు, జులై 7—ఇక్కడి రంగనాయకులపేటలో ఇటీవల అల్లూరు నన్నయ భట్ట సుబ్బరాజు అనేఅతను, కాలేజి లెక్చరరు శ్రీ సి. వి. రామన్ ఇంటిదగ్గర వారి అబ్బాయి సత్యనారాయణ స్కూటర్‌మీద కూర్చొని వుండగా మిఠాయిలుపెట్టి చేతిన వున్న బంగారు మురుగును దొంగిలిస్తుండగా ప్రక్కనవున్నవారు చూసి పట్టుకొని పోలీసు రిపోర్టుచేశారు.

రెండవ పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. గోపాలరావు అతనిని అరెస్టుచేసి, అతనిద్వారా ఇంకా సుమారు ఎనిమిదివందల ఖరీదుచేసే నెక్లస్, వస్త్రాలు, తదితర వస్తువులను స్వాధీనం చేసుకొని కేసు రిజిష్టరు చేసి కోర్టుకు హాజరుపరచారు.

అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ టి. శేషయ్య విచారించి, శ్రీ నన్నయ్య భట్టు సుబ్బరాజుకు మూడేళ్ళ రెండు నెలల శిక్షను విధించి, విశాఖపట్నం జైలుకు పంపారు.

ఇటువంటి దొంగతనాలు పట్టణంలో చాల జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

సుబ్బులు అనే బాలుడు పట్టణంలో కోళ్ళను దొంగిలించుకొని పోయి పోడుకోళ్ళ వారికి అమ్ముతున్నాడు, కోళ్ళుపోయినవారు పోలీస్ రిపోర్టుచేయగా శ్రీ ఎస్. గోపాలరావు ఆచూకీ తీసి ఆ బాలుని పట్టుకొని కోర్టులో హాజరుపరచారు. మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ టి. శేషయ్య విచారించి, ఆ బాలునికి రెండు సంవత్సరాల శిక్షను విధించి, హైదరాబాద్ బాలుర శిక్షణ కేంద్రం స్కూలుకు పంపారు.

ఆకాశవాణి

మంగళవారం జులై 9

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. శుభోదయం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పురాణ కాలక్షేపం, 6.30 చిత్రతరంగిణి—సినీ సంగీతం. 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు. 7.45 రేడియో వార్తావాహిని. 8.00 లలిత సంగీతం, 8.30 ఢిల్లీనుంచి రిలే, 8.40 ప్రాడేక్ట్ సుగం సంగీత్, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంతో వార్తలు, 10.35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం. మంగళధ్వని, 6.40 ఆంగ్లంలోవార్తలు, 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులోవార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి. 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 వాద్యగోష్ఠి. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పద్యపఠనం, 7.30 చిత్రసీమ, 7.45 రేడియో వార్తావాహిని. 8.00 మీడు కోరిన పాటలు, 8.30 గానసుధ 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9.30 విజయవాడ వలె ఆంగ్లంలో వార్తలు. 10.40 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 లాల్‌గిరిజీ: తబ్లా 2.30 శ్రీల కార్యక్రమం, సా॥ 7.30 కె. ఎమ్. బేగ్, 8.00 మరాటి శ్రోతలకు, 8.40 శాస్త్రీయ సంగీతం 9.00 చిత్రపట్నీ. 10.00 జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం, 9.15 ఎస్. సీత: వీణ, 8.45 గీతమంజరి, 10.30 మధుర గీతం. 10.55ఆంగ్లంలోవార్తలు,మ॥ 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం, 6.00 విరామ సంగీతం. 6.15 కార్యక్రమ వివరణ. వాణిజ్య వార్తలు, 6.30 వాద్యసంగీతం, వీణ, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00విలయాట్టుమైదానం 8.10విరామ సంగీతం, 8.15 జనతానగర్ - సంఘం, 8.50 వాద్య సంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 గీతమాలిక, 11.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 వాద్యసంగీతం 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాస్ ఎ వలె, 6.45 లలితసంగీతం 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 చిత్రగానం, 8.30 రేడియో న్యూస్ రీల్. 8.40 విరామసంగీతం, 8.45 మద్రాస్ ఎ వలె, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలోవార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, జులై 7—కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖల స్టేట్ మంత్రి శ్రీ ఎస్. చంద్రశేఖర్ నిన్న ఉదయం ఇక్కడ విల్లింగ్‌టన్ ఆస్పత్రిలో చేరారు.

ఆయన ఆస్పత్రిలో నాలుగు రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు.

శ్రీ మురార్జీ ఎదుట కాంగ్రెసువాదుల వ్యతిరేక ప్రదర్శనలు

పశ్చిమబెంగాల్ నాయకత్వాన్ని తొలగించాలని విజ్ఞప్తి

కలకత్తా, జులై 7—పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం అధికారంలోవున్న నాయకత్వాన్ని రాజీనామా చేయమని అయిదు వందలమంది కాంగ్రెసు రెబెలు గుమాటు దాటులు మొన్న నిడుదంత్రం ఉపప్రధాని శ్రీ మురార్జీ కాంగ్రెసు భవనం ప్రాంగణంలోకి రాలుపెట్టగానే ప్రదర్శనలు ప్రారంభించారు.

దర్శనంలో తమిస్తూ కూడా ప్రదర్శనలు నినాదాలు వ్రాసిన పలకలను చేతపట్టుకుని ప్రస్తుత అధికారపక్షాన్ని తొలగించవలసిందిగా కాంగ్రెసు జెండాలను చేతపట్టుకుని నినాదాలు చేశారు.

చెదురుమదురుగా కాంగ్రెసు భవనంలోవున్న కార్యకర్తలు ప్రదర్శనకు అర్థాలాన్ని హేళనచేస్తూ వ్యతిరేక నినాదాలుచేశారు.

ప్రదర్శకులు శ్రీ మురార్జీకారును చుట్టుముట్టగానే రక్షణ నిమిత్తం కారుచుట్టూత రక్షణశ్రేణిని ఏర్పరచారు. అదేకాదులోవున్న పశ్చిమ పోలీసు రక్షణశ్రేణి ప్రదర్శకులను తరుమగా బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ప్రతాప్‌చంద్ర చుందెర్ కాంగ్రెసు భవనంలోకి పారుకుంటూ పోయారు.

ప్రదర్శకులు ఒక విజ్ఞాపన పత్రాన్ని మురార్జీకి సమర్పించినట్టు తెలుస్తున్నది.

తూర్పు రైల్వే మండలంలో గూడ్సు రైలు ప్రమాదం

మురాదాబాద్, జులై 7— తూర్పు రైల్వే మండలంలో మురాదాబాద్-కాశీపూర్ సెక్షన్‌లో ఇక్కడకు పదిహేను మైళ్ళ దూరంలో ఉన్న సిపాల్‌సానా స్టేషన్‌వద్ద మొన్న గూడ్సు రైలుకు ప్రమాదం జరిగి పదిహేను వ్యాగన్లు పట్టాలు తప్పి పోయాయి.

భారీవర్షాల మూలంగా రైలు దూరానికి గండ్లుపడి ఈ ప్రమాదం జరిగినట్టు అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

వర్షానికి రైలుమార్గం మునిగిపోయి, అనేక స్లీపర్లు కొట్టుకుపోయాయి. ఇందు మూలంగా ఒక ప్యాసింజరును నిన్న రద్దు చేశారు.

మండలాల ప్రాతిపదికపై జాతీయ సమైక్య సాధన

రెండు, మూడు రాష్ట్రాలను కలపాలని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ సూచన

హైదరాబాద్, జులై 7—

జాతీయ సమైక్యతను సాధించేందుకు రెండు మూడు రాష్ట్రాలను మండలాల పద్ధతిక్రింది కలపడం సముచితమని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న ఇక్కడ అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించిన తదుపరి ఆయన హైదరాబాద్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ సందర్భంలో ఆయనకు వీరశైవ విద్యావర్ధక హాస్టల్ వారు సన్మానసభను నిర్వహించారు. ఆ సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

నూతన రాష్ట్రాలను ఏర్పరచే విధానికి స్వస్తి చెప్పవలసిన సమయం ఇదేనని, ఉన్న రాష్ట్రాలలో ఐక్యతను పెంపొందించేందుకు శ్రద్ధ అవసరమని. కలపడానికి ఇష్టంలేని రాష్ట్రాలను సంఘటిత పరచి మండలాన్ని సజీవం చేయడానికి ప్రయత్నించాలని ఆయన వివరించారు.

ఇటువంటి ప్రతిపాదనలకు నేడు ప్రతి ఘటనలువున్నా ఏనాటికైనా రాష్ట్రాల సమైక్యత తప్పదని ఆయన ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రిగా తాను అటువంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం కష్టమేఅయినా తాను సుహృద్భావంగల స్నేహితుల మధ్య వున్నందువల్ల తన అభిప్రాయాన్ని తెల్లం చేయడానికి వెనుకాడనని ఆయన పక్కాణించారు.

తెలుగు, కన్నడ భాషలను విలీనం చేసి ఒకే లిపిని రూపొందించాలని ఆయన ప్రతిపాదించారు.

కృష్ణానదీ జలాల వివాదాదాన్ని ప్రస్తావిస్తూ ఒకసారి వివాదాంశాన్ని మధ్యవర్తిత్వానికి కొథిపోయినప్పుడు నిర్ధయానికి తలవొగ్గాలని ఆయన అన్నారు.

అసలు సమస్య రెండు రాష్ట్రాల మధ్య ఎన్నడూ పెద్దదిగా లేదని, అభిప్రాయ భేదాలు మాత్రం వున్నాయని. స్వలాభపరులు వీటిని కొండంతలు చేశారని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్రాలు సుహృద్భావ సంబంధాలను నిలుపుకుంటున్నాయని. ఏవైనా తేడాలుంటేపరస్పర అవగాహన చర్చలతో పరిష్కరించుకోవడం జరుగుతుందని శ్రీ పాటిల్ ఉద్ఘాటించారు.

విజయవాడలో జులై 12 న రాష్ట్ర స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు సమావేశం

విజయవాడ జులై 7— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం ఈ నెల 12 వ తేదీ ఉదయం ఎదిగంటలకు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందని, ఆ సమావేశానికి బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు అందరూ రావలసిందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ తెలియజేశారు.

అస్సాంలోని వరద బాధితుల సహాయార్థం కంబోడియా అధినేత సిహానోక్ ఇండియాకు 42 వేల రూపాయలు పంపారు.

తెన్నేరు రైతు ప్రముఖుడు శ్రీ అట్లూరి వెంకట నరసయ్య మృతి

తెన్నేరు, జులై 7— స్థానిక రైతు ప్రముఖులు, బెజవాడ మెడికల్ స్టోర్స్ భాగస్వాములలో ఒకరైన శ్రీ అట్లూరి వెంకట నరసయ్య జులై 2 వ తేదీ రాత్రి విజయవాడ అమెరికన్ ఆసుపత్రిలో మరణించారు, ఆయన కొంతకాలంగా అస్వస్థతగా వున్నారు. 3 వ తేదీన ఆయన భౌతిక శరీరానికి ఇక్కడ అంత్యక్రియలు జరిపారు. శ్రీ నరసయ్య వయస్సు సుమారు 70 సంవత్సరాలు, ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

రష్యా ఆయుధ సహాయానికి పాకిస్తాన్ ప్రయత్నాలు

ఫలించక పోవచ్చునని అభిజ్ఞుల భావన

న్యూఢిల్లీ, జులై 7—

సోవియెట్ యూనియన్ నుంచి సైనిక సామగ్రిని సంపాదించడానికి పాకిస్తాన్ ఇటీవల చేసిన ప్రయత్నాలు ఫలించేటట్టు కనపడడంలేదని ఇక్కడ అధికారవర్గాలకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

పక్షం రోజుల క్రితం మాస్కో పర్యటించిన సైనిక ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ మహమ్మద్ యాహ్యాఖాన్ సోవియెట్ ఆయుధాలను సంపాదించే అవకాశంపై సోవియెట్ నాయకులతో పెక్కు చర్చలు జరిపారు.

ఈ సందర్భంలో సోవియెట్ రక్షణ శాఖ అధికారులు, వారి గౌరవార్థం వైమానిక విన్యాసాలను కూడా ఏర్పాటుచేశారు.

పాక్ ప్రతినిధివర్గానికి ఇచ్చిన ఘన స్వాగతం. వైమానికుల విన్యాసాలు చైనా దృష్టిని ఆకర్షించడానికేనని రాజధానిలో పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్‌కు, చైనా నుంచి వేడుచేయాలనే విషయంలో మాస్కో తాత్పర్యత పనుచుస్తదట.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలను పెంపొందించాలనే ఆసక్తి చూపుతున్న రష్యావారు ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచే దర్యాప్తుకేనికి తలపడక పోవచ్చునని న్యూఢిల్లీ వర్గాలవారు భావిస్తున్నారు.

సోమవారంనుంచి రష్యాలో రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ అధికారహోదాలో ఏర్పాటైన జరిపే సందర్భంలో ఈ మేరకు సోవియెట్ నాయకులనుంచి హామీ లభించగలదని భావిస్తున్నారు.

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలు

భారతీయ వాణిజ్య మండలి విమర్శ

మద్రాస్, జులై 7— రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వడాన్ని నిషేధిస్తూ ఆమోదించబడిన కంపెనీల సవరణ చట్టాన్ని భారతీయ వాణిజ్య మండలి "పిలువాచట్టనిది"గా అభివర్ణించింది.

రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న సమాఖ్య సమావేశం నిన్న ముగిసింది. ఆ సందర్భంలో ఒక పత్రికా ప్రకటన వెలువరించారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ హానికర లంచగొండి తనం వంటి ఇతర అవినీతి పనులకు ప్రోత్సహిస్తుందని ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ పద్ధ వ్యక్తుల కంపెనీల ప్రాథమిక స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకం కలిగిస్తుందని, రాజకీయాలలో ప్రవేశించరాదని పరిధ్వంది చేస్తుందని వారు ఆ ప్రకటనలో వివరించారు.

వ్యాపారానికి, పరిశ్రమకు సహాయకారి కాగలదని భ

పారిస్ చర్చలలో పరిష్కారావకాశాలు

ఇంతలో కానరావడంలేదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ స్పష్టీకరణ

పారిస్, జులై 7—

పారిస్ శాంతి చర్చల ఫలితంగా ఇప్పుడప్పుడే శాంతియుత పరిష్కారం కుదిరే సూచనలు లేవని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న అన్నారు.

పారిస్‌లో ఆయన అగిన సందర్భంలో విలేకరులతో ఆయ ముచ్చటిస్తూ శాంతియుత పరిష్కారం కుదరాలంటే ఇంకా ముందు ఎంతోకథ వుందని ఆయన అన్నారు.

ప్రతిష్ఠంభనలో పడిన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రయత్నాలు ఆయన చేయగలరని తెలుస్తున్నది.

ఫ్రెంచి విదేశాంగశాఖ మంత్రి శ్రీ మైఖేల్ డిబ్రెతోను అమెరికా పనుపున చర్చల ప్రధాన సంధాన కర్త శ్రీ ఆవిరల్ హెరీమన్‌ను కలుసుకున్న తరువాత ఉథాంట్ విలేకరులతో ముచ్చటించారు.

ఈ స్థితిలో చర్చలకై మూడవ వ్యక్తి ప్రమేయానికి అవకాశంలేదని ఆయన అభిప్రాయపడ్డారు. తానుగాని, అధ్యక్షుడు డిగోల్‌గాని చర్చలలో మధ్య వర్తిత్వం నెరపగలరన్న వార్తలను ఖండించారు.

తనంతతాను ప్రతిపాదించడానికి ఏమీ లేదని, పారిస్‌లో ఆగనంలో తన అభిప్రాయం పంతా చర్చల పురోగతిని సమీక్షించడమే నని ఆయన అన్నారు.

"అసమానత్వాన్ని దేవుడైనా తొలగించలేడు"

లక్నో, జులై 7 —శ్రీకృష్ణుడు కూడా తన అనుచరులలోగల ఆర్థిక వ్యత్యాసాలను తొలగించలేక పోయాడు. ఈ వ్యత్యాసానికి ఉదాహరణ సుదాముడేనని సీనియర్ కాంగ్రెసు నాయకుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ నాయకత్వాన కాంగ్రెసులోగల "యువవర్గం" ఆరోపణలకు సమాధానమిస్తూ శ్రీ బహుగుణ పైవిధంగా అన్నారు.

పేదలపరిస్థితిని మెరుగుపరచడంలోను, సోషలిజంపై పార్టీ తీర్మానాలను అమలు జరపడంలోను కాంగ్రెసు నాయకత్వంవిఫలమైనదని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో "యువవర్గం" ఆరోపించింది.

శ్రీ బహుగుణ తన ప్రసంగంలో శ్రీకృష్ణుడు, ఆయన బాల్య స్నేహితుడు సుదాముడు విషయాన్ని వివాదంలోకి లాగగా, సుదాముడు సహాయాన్ని అర్థించక పూర్వమే శ్రీకృష్ణుడు సుదాముని సర్వ సంపదలతో దీవించాడని శ్రీ చంద్రశేఖర్ సమాధానమిచ్చారు.

అయితే ప్రస్తుతం కాంగ్రెసు నాయకులు పేదలు వచ్చి అడిగినప్పటికి తదనుగుణంగా వ్యవహరించడం లేదని అయన అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధి చిలీ పర్యటన

వచ్చే అక్టోబరులో

శాంటియాగో (చిలీ), జులై 7— భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చే అక్టోబర్ రెండవ తేదీనుంచి అయిదవ లేటిన్‌అమెరికన్ థిలీలో అధికార పర్యటన జరుపుతారని నిన్న ఇక్కడ అధికార యుతంగా ప్రకటించారు.

హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ కూడా అమెరికాపాటు లాటిన్ అమెరికా పర్యటనలో పాల్గొంటారని ఆ ప్రకటనలో వెల్లడించారు.

భారత జలాంతర్గామి ప్రధాన కార్యాలయం

విశాఖపట్నంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 7— భారతీయ జలాంతర్గామి ప్రధాన కార్యాలయాన్ని, తూర్పు ప్రాంతం నౌకాదళ ప్రధాన కార్యాలయమైన విశాఖపట్నంలో నెలకొల్పుతారు.

నౌకాదళం ప్రధానాధికారి శ్రీ ఎ.కె. భట్జీ నిన్న జరిగిన ఉత్సవం సందర్భంలో విశాఖలో ఈ కార్యాలయానికి శంకు స్థాపన జరిపారు.

చైనా అపహరించిన బెస్తవారి విడుదల

హాంకాంగ్, జులై 7— హాంకాంగ్ జలాలలో గత ఆదివారంనాడు చైనీయులు బలాత్కారంగా పట్టుకొని వెళ్లిన 60 మంది బెస్తవారిలో చాలామందిని చైనా నిన్న విడుదల చేసింది.

విడుదల అయినవారు నిన్న తమ స్వగ్రామం చేరుకొన్నారు.

(1వ పేజీ తరువాయి)

దేశంలో అశాంతి ఎక్కడ రేకెత్తినా మహిళలు నిరసించి ఆందోళన చేయాలని శ్రీ విజలింగప్ప అన్నారు.

తొలుత ఆయనకు ఆ సమావేశంలో ఒక విన్నపపత్రం సమర్పించబడింది. అందులో రాష్ట్రంలో నానాటికి శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, రాతల పూట శ్రీలు పంటరాగా బయటకు రావడానికి భయపడుతున్నారని పేర్కొనబడింది.

"అధర్మాన్ని పట్టు పెట్టడానికి మహాభారతంలో ద్రౌపదివలె రాష్ట్రంలో శాంతి భద్రతల క్షీణతపై మహిళలు కూడా "పట్టదం కోపం" ప్రదర్శించి ప్రతిఘటించాలని ఆయన అన్నారు.

తీవ్రవాదం: రివిజనిజం

ప్రజా ఉద్యమాలకు హానికరమని శ్రీ సుందరయ్య వ్యాఖ్య

కలకత్తా, జులై 7— ప్రజా ఉద్యమాలకు తీవ్రవాదం, రివిజనిజంలు హానికరమని అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. సుందరయ్య అన్నారు.

కేరళ మంత్రివర్గంలోని సభ్యులైన శ్రీ నంబూద్రిపాద్, శ్రీ టి. వి. థామస్‌పై చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ "ఒకసారి ఆరోపణ చేస్తే దానిని ఉపసంహరించుకోవడం అనాగరికం" అని ఆయన అన్నారు.

కేరళలో అతివాదం ఇంకా ఎందుకొనసాగుతున్నదని ప్రశ్నించగా కేరళ సంక్షేమం దృష్ట్యా కాంగ్రెసుకు వ్యతిరేకంగా నిలిచిన ప్రతిపక్షాల సమైక్య చర్యలో పాల్గొనడానికి అవసరమని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా కేరళలో జరపాలనుకుంటున్న పోరాటంలో తన పార్టీ చేయి కలపడాన్ని ఆయన సమర్థించారు.

పి. టి. విలేకరి ఇలా వ్రాస్తున్నారు: శ్రీ నంబూద్రిపాద్ సమర్పించిన నివేదిక దృష్ట్యా పొలిట్ బ్యూరో కేరళ పరిస్థితిపై చర్చించింది. కేరళలో ప్రంట్‌ను పటిష్ఠంగా వుంచడానికి చేస్తున్న కృషిని పొలిట్ బ్యూరో అభినందించింది.

జాన్సన్ కారుపై కోడి గ్రుడ్లు

టాస్ కాల్వాడార్, జులై 7 — అమెరికా ప్రెసిడెంట్ కారుపై నేడిక్కడ కోడి గ్రుడ్లు, అనేక రంగుల బాంబులు విసరబడ్డాయి.

సెంట్రల్ అమెరికన్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్తుతుండగా ఇది జరిగినది.

ఇజ్రాయెల్‌కు తిరిగి అమెరికా ఆయుధాలు

విమాన విధ్వంసక రాకెట్ల అమ్మకానికి వాషింగ్టన్ సమ్మతించినట్టు రక్షణశాఖ వెల్లడి

వాషింగ్టన్, జులై 7—

ఇజ్రాయెల్‌కు అదనంగా విమాన విధ్వంసక రాకెట్లను సరఫరా చేయడానికి అమెరికా సమ్మతించినట్టు రక్షణ శాఖ నిన్న వెల్లడించింది

1967 లో అరబ్-ఇజ్రాయెలీ పోరాటం తర్వాత, ఆ దేశానికి అమెరికా కొత్తగా ఆయుధాలను అమ్మడం ఇదే మొదటిసారి.

ఈ మిసైల్స్ కేవలం ఆత్మరక్షణకేనని అంటున్నారు. అయినప్పటికి, దీనివల్ల 50 నూథర్‌సానిక్ ఎఫ్.4 ఫాంటం రకం జెట్ బాంబర్లను ఇజ్రాయెల్‌కు అమ్మే విషయమై ఇంకా జరుగుతున్న పరిశీలనకు స్పష్టత చెప్పడం కాగలదు.

ఈజిప్టు, ఇజ్రాయెల్ ప్రతినిధులమధ్య సమావేశం

టెల్ అవీవ్ సూచన

జెరూసలెం, జులై —7 సమితిప్రత్యేక ప్రతినిధి డాక్టర్ గున్నార్ జారింగ్ సూచించిన విధంగా శ్రీ జారింగ్ సమక్షంలో ఈజిప్టు, ఇజ్రాయెలీ ప్రతినిధులమధ్యసమావేశానికి ఈజిప్టు అంగీకరించడం సమంజసం కాగలదని ఇజ్రాయెలీ విదేశాంగ మంత్రి అబ్బాఎబన్ చెప్పారు.

ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమూద్ రియాద్ గత గురువారం కోపెన్‌హాగన్‌లో చేసిన ప్రకటనను ప్రస్తావించి ఆయన ఇజ్రాయెల్ ఉనికిని గుర్తించినపుడు ఇది ఈజిప్టుయన్నకు ఇష్టమయినా కాకపోయినా తప్పదని అన్నారు.

మధ్య ప్రాచ్యరాజ్యాలు పరస్పరం ఉనికిని గుర్తిస్తున్నవా లేదా అనేది సమస్య కాదని, అవి ఒప్పందానికి వచ్చి, శాంతిని కోరుతూ సంతకాలు చేసుకొనగలవా లేదా అనేది సమస్య అన్ని శ్రీ ఎబన్ అన్నారు.

శ్రీరియాద్ అన్నమాటలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ఎబన్, ఉనికికి సంబంధించిన వాస్తవాలను శాంతికి సంబంధించిన వాస్తవాలుగా మార్చవలసిన అవసరంకలదని చెప్పారు.

అరబ్‌లకు రష్యా ఆయుధ సహాయం

ఎక్కువగా లభ్యం కావచ్చునని ఇజ్రాయెల్ మంత్రి వివరణ

హైఫా (ఇజ్రాయెల్), జులై 7—ప్రెసిడెంట్ నాసర్ మాస్కో పర్యటన ఫలితంగా ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు సోవియెట్ సైనిక సహాయం అధికంగా లభించే అవకాశం కలదని ఇజ్రాయెలీ క్యాబినెట్ మంత్రి ఒకరు చెప్పారు.

సమాచార శాఖ మంత్రి శ్రీ ఇజ్రాయెల్ గెలీలీ మెన్సు ఇక్కడ ప్రసంగిస్తూ, ఈ విషయంలో గల ప్రపంచ వ్యాప్తమైన చిక్కులను, అరబ్ రిపబ్లిక్ సైనిక పాటవాన్ని రష్యన్ పరిశీలించగలన్న అభిప్రాయం వెల్లడించారు.

ఇజ్రాయెలీ, జోర్డాన్ సైనికులమధ్య కాల్పులు

టెల్‌అవీవ్, జులై 7— ఇజ్రాయెలీ, జోర్డాన్ సైనికులమధ్య నిన్న జోర్డాన్ సరిహద్దులో కాల్పులు జరిగాయి.

ఈ కాల్పులలో మెషిన్ గన్స్ కూడా ఉపయోగించారు. ఇజ్రాయెలీ సైనికుల పక్షాన ఏ విధమైన నష్టం జరగలేదని సైనిక ప్రకటన వెలువడింది.

బందరు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బూరగడ్డ వాయు నందనరావుకు సన్మానం. సభాధ్యక్షులు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు, శ్రీ ముదునూరి శేషగిరిరావు, శ్రీ శీలంశెట్టి శ్రీధరం నాయుడులను ఈ చిత్రంలో చూడవచ్చు

విజయవాడ వైపు వచ్చే మూడు రైళ్లు రద్దు

—ఫైర్మన్ల గైరుహాజరు ఫలితం

మద్రాసు, జులై 7—

ఫైర్మన్లు చాలా మంది డ్యూటీలలోనికి రానికారణంగా నేడు మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాసు - విజయవాడ ప్యాసింజర్, మద్రాసు-విజయవాడ పార్సిల్ ప్యాసింజర్ రద్దుచేయబడ్డాయి.

మద్రాసు, ఎగ్మోర్ స్టేషన్‌లో మాత్రం రైళ్ళు రాకపోకలు యధా ప్రకారంగానే వున్నాయి.

ఫైర్మన్‌ల చర్యవల్ల మదురై, తిరుచినాపల్లి డివిజన్‌లలో పని కుంటుపడింది. జబ్బుగావున్నదని నిబ్బందిలో 75 శాతం పనులకు హాజరుకాలేదట. ఫైర్మన్లను రిక్రూట్ చేసి, పరిస్థితిని మెరుగుపరచగలమని దక్షిణ రైల్వే ప్రతినిధి చెప్పారు.

మర్కట రాజుకు అంత్యక్రియలు

రాజకోట, జులై 7— శ్రీ హనుమాన్ "అవతారం"గా భావించబడినఒక మర్కటం అంత్యక్రియలలోనుకేంద్రపరిపాలిత జిల్లాలోని ధరాగధరపట్టణానికి చెందిన వేలాది ప్రజలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంవల్ల ఈ వానర రాజు మొన్న అసువులు బాసినట్టు ఇక్కడికు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

పట్టణంలో నిన్న సంతాప దినంగా పరిగణించి, స్త్రీలు, పురుషులు, పిల్లలు వేల సంఖ్యలో నిండూరం పల్లుకుతూ, మృతమర్కటం "దర్శనం" చేసుకొన్నారు.

పాలకుల నదీతీరంలో ఆ వానర రాజుకు పూర్తి మత విధులలో అంత్యక్రియలు జరిపారు. దీనికి స్మారక చిహ్నంగా హనుమాన్ అలయాన్ని నిర్మించాలని కూడా ప్రజలు నిర్ణయించారు.

"ఇండో-రష్యన్ సంబంధాలలో ముఖ్య సంఘటన"

రాష్ట్రపతి సందర్శనపై "ఇజ్వెస్తియా" వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 7 — రేపటి నుంచి ప్రారంభం కానున్న రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ రష్యా పర్యటన ఉభయ దేశాల సంబంధాలలో ప్రధాన ఘట్టం కాగలదని సోవియెట్ రష్యా ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" వ్రాసింది.

ఇండో - సోవియెట్ సంబంధాలు దృఢతరం కావడానికి రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ తలపెట్టిన యాత్ర జయప్రదం కావాలని సోవియెట్ శ్రీ, పురుషులు కోరుకున్నట్టు ఈ పత్రిక ఒక ప్రత్యేక వ్యాసంలో పేర్కొన్నది.

మొఘల్, బ్రిటిష్ పాలకులు ఇచ్చిన "జాగీర్ల" స్వాధీనం

—పంజాబ్ ప్రభుత్వం నిర్ణయం

ఛండీఘర్, జులై 7—

మొఘల్ చక్రవర్తుల పాలనాకాలంలోను, స్వాతంత్ర్య ఉద్యమం కాలంలో జాతీయ కార్యకలాపాలలో పాల్గొన్నందుకు కొందరికి పంజాబ్‌లో ఇచ్చిన "జాగీరులు"ను అన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని రెవిన్యూమంత్రి శ్రీ ఫకీర్ చాంద్ గుప్తా నిన్న ఇక్కడ వెల్లడించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, శ్రీ చాంద్‌గుప్తా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసినవారికి "జాగీర్లు" ఇవ్వడం జరిగిందని, వీటిని వారు ఇంకా అనుభవిస్తున్నారని అన్నారు. కోర్టు దూపాయలిలువగలఅటువంటి జాగీర్లనుప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని ఆయనఅన్నారు.

దేశానికి తమ సేవలను అంకితంచేసినందుకు సైనికులకు ఇచ్చిన జాగీర్లను ఈ విధంగా తీసుకొనడం జరగదని, వాటికి ఎటువంటి నష్టం వాటిల్లదని కూడా ఆయన స్పష్టం చేశారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఇందుకోసం శాసనం చేయవలసిన అవసరం లేదని చెప్పారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor: Narlu Venkateswara Rao.

థాయ్-మలేసియా సరిహద్దులలో చైనా దౌర్జన్య చర్యలు

—ఉపప్రధాని అబ్దుల్ రజాక్ ఆరోపణ

కౌలాలంపూర్, జులై 7—

థాయ్‌లెండ్-మలేసియా సరిహద్దులలో చైనా దౌర్జన్య చర్యలను ప్రోత్సహిస్తున్నట్టు స్పష్టమైనదని మలేసియా తాత్కాలిక ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ నిన్న ఇక్కడ అన్నారు.

థాయ్‌లెండ్, మలేసియా, లావోస్, బర్మాలలో దౌర్జన్య చర్యలు పురికొల్పుడానికి చైనా కమ్యూనిస్టులు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసింది హాంకాంగ్ మంచి వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ వార్త నిజమైతే మలేసియా, ఆంతరంగిక వ్యవహారాలలో చైనా తోక్కాన్ని ఇది వ్యక్తం చేస్తున్నదని అన్నారు. దౌర్జన్య దాడులను పట్టుకునే ప్రయత్నంలో మలేసియా సైనికులు థాయ్ సరిహద్దులోనికి దూరబడవచ్చునని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రికి కేంద్ర చేనేత సంఘాల విజ్ఞప్తి

కోర్కెల విషయమై జులై 10 న కేంద్రంతో చర్చించగలనని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7—కేంద్ర చేనేత సహకార సంఘాలు. కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నుండి పేరుకుపోయిన నూలు నిల్వలు కొనుగోలు చేసేందుకు వలసిన పరపతి సౌకర్యాల విషయం జులై పదిన కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖతో సంప్రతించనున్నముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఆంధ్ర ప్రాంతపు సహకార నూలుమిల్లుల ప్రతినిధివర్గానికి చెప్పారు.

ఈ ప్రతినిధి వర్గంలో పలువురు సభ్యులు వున్నారు.

ముఖ్యమంత్రిని శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య కలుసుకుని నలభై లక్షల మేరకు ఖర్చు కాకుండా పడివున్న నిల్వలను వదిలించుటనే ప్రయత్నాలు చేయకపోతే ఇక ఏ మాత్రం ఉత్పత్తి జరగదని, తుదకు 15 వందల మందికి నిరుద్యోగం ప్రాప్తించగలదని ముఖ్యమంత్రికి తెలియజేశారు.

కృష్ణా. గోదావరి జిలాల సమస్య

కొన్ని అంశాలను యోచించవలసిందిగా కేంద్రానికి మైసూర్ లేఖ

బెంగుళూరు, జులై 7—కృష్ణా గోదావరి జిలాలు తగాయివాను మర్యాదకరి పరిష్కారానికి కొనిపోయేముందు కొన్ని అంశాలను యోచించవలసిందిగా మైసూరు ప్రభుత్వం కేంద్రానికి ఒక లేఖలో పేర్కొన్నది.

నీటిని కేటాయించడం న్యాయపరంగాను, ఉచితానుచితాన్ని గుర్తెరిగి చేయవలసిందిగాను మైసూర్ ప్రభుత్వం అలేఖలో వ్రాసినట్టు తెలుస్తున్నది.

ప్రధాన నదులు, వాటి ఉపనదుల నుండి వచ్చే నీటిలో ఏయే రాష్ట్రానికి ఎంత రాతగునో నుస్పష్టం చేయవలసిందని, అందువలన ఆయా రాష్ట్రాలు కేటాయింపబడిన నీటి ప్రమాణాన్ని స్వేచ్ఛగా వాడుటనే అవకాశం వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

ఎగువ కృష్ణా ప్రాజెక్టు క్రింద కనీసం ఇరవై లక్షల ఎకరాలు సాగుచేసేందుకు రాష్ట్రం సమర్థవంతంగా వుండేలాగున నీటి ఎంపిజీ జరిగాలని మైసూర్ ప్రభుత్వం కోరింది.

నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు పరచేందుకు గాను తగినంత యంత్రాలాన్ని ఏర్పరచుటనేహక్కు రాష్ట్రాలకు ఇవ్వాలని కోరింది.

తుంగభద్ర జలాలను వినియోగించుటనే విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో చర్చించేందుకు మైసూరు ఇష్టపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఇటీవల జాతీయ సమైక్యతాపరిషత్ సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నపుడు ఉభయ రాష్ట్రాలు ముఖాముఖి చర్చలు జరపడానికి తాము సమ్మతించినట్టు శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

కేంద్రం సూచించినట్టుగా సమస్య ఉన్నత స్థాయి సంఘంచే పరిష్కరించబడడాన్ని మైసూర్ ప్రభుత్వం అభిలషించడంలేదు.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

కోర్కెల విషయమై జులై 10 న కేంద్రంతో చర్చించగలనని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7—కేంద్ర చేనేత సహకార సంఘాలు. కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నుండి పేరుకుపోయిన నూలు నిల్వలు కొనుగోలు చేసేందుకు వలసిన పరపతి సౌకర్యాల విషయం జులై పదిన కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖతో సంప్రతించనున్నముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఆంధ్ర ప్రాంతపు సహకార నూలుమిల్లుల ప్రతినిధివర్గానికి చెప్పారు.

ఈ ప్రతినిధి వర్గంలో పలువురు సభ్యులు వున్నారు.

ముఖ్యమంత్రిని శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య కలుసుకుని నలభై లక్షల మేరకు ఖర్చు కాకుండా పడివున్న నిల్వలను వదిలించుటనే ప్రయత్నాలు చేయకపోతే ఇక ఏ మాత్రం ఉత్పత్తి జరగదని, తుదకు 15 వందల మందికి నిరుద్యోగం ప్రాప్తించగలదని ముఖ్యమంత్రికి తెలియజేశారు.

సర్దార్స్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం

ఫీపువరం, ఆకివీడు కేంద్రాలలో చురుకుగా పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఫీపువరం, జులై 7— రేపు ఉదయం నుంచి ఫీపువరం, ఆకివీడు, పీరవాసరం పోలింగ్ కేంద్రాలలో శాసన మండలికి సర్దార్స్ సెంట్రల్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఎన్నికలు ప్రారంభమైనాయి.

పోలింగ్ చురుకుగా సాగుతున్నది.

వాతావరణం కూడా ఆహ్లాదంగా వున్నందున ఫీపువరంలో పోలింగ్ కేంద్రంలో ఓటర్లు బారులు తీరివున్నారు. మధ్యాహ్నం వస్తోందింటికే 45 శాతం ఓట్లు పోలైనట్టు తెలుస్తున్నది.

ఆకివీడు, పీరవాసరం ప్రాంతాలలో మధ్యాహ్నానికి 50 శాతం ఓట్లు పోలైనాయి.

ఉపాధ్యాయులు నియోజకవర్గానికి కూడా పోలింగ్ చురుకుగానే సాగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

అమెరికాలో ద్రవ్యోల్బణ స్థితి

రిచర్డ్ నిక్సన్ ఆరోపణ

న్యూయార్క్, జులై 7—ప్రెసిడెంట్ జాన్సన్ యుద్ధాన్ని త్వరలో ముగింపు చేయాలనే ఓటమిపై "జాదం" ఆడిన కారణంగా, అమెరికా తీవ్రమైన ద్రవ్యోల్బణం కౌగిలిలో చిక్కుకొన్నదని మాజీ వైస్ ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ ఆరోపించారు.

ఆ మార్పుపు విధానానికి మొత్తం దేశం మూల్యం చెల్లిస్తున్నదని, లిండన్ జాన్సన్ అధికారం నుంచి వైదొలగిన తర్వాత కూడా చాలా కాలం మూల్యం చెల్పించక తప్పదని ఆయన అన్నారు.

అస్సాంలో వరదల పరిస్థితి

నేడే ప్రధానిచే పరిశీలన

గౌహతి, జులై 7— ఇటీవల అస్సాంలో వరదలు కల్పించిన భీకర పరిస్థితిని రెండు రోజులపాటు పరిశీలించడానికి ప్రధాని ఇందిరా గాంధి రేపు ఇక్కడకు వస్తున్నారు. ఈ వరదలవల్ల పీడుస్నర లక్షలమంది ప్రజలకు నష్టం కలిగింది.

ప్రధాని రేపు ఉదయం ఇక్కడికి వచ్చాక మైళ్ల దూరంలోగల విమానాశ్రయంలో ఉదయం 9.30 గంటలకు దిగుతారు.

ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, డాక్టర్ కె.ఎల్. రావు, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా వుంటారు.

బొంబాయిలోని కెయిజర్ చెస్సిస్టైల్ మిల్లును స్వాధీనం చేసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు బొంబాయి వార్త.

1968 సంవత్సరంలో మీ అదృష్టం

ఒక పోస్టుకార్డుపై మీపేరుయ ఒక పువ్వు పేరులో మీ చిరునామా వ్రాసి పంపండి. రాబోయే 12 మాసాలలో మీ అదృష్టం ఎలా గుంటుందో, వ్యాపారంలో లాభనష్టాలు, ఉద్యోగంలో ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫరు, జననం, వివాహం, సుఖసంతోషాలు మొదలయిన విషయాలలో మీకేవైనా గ్రహదోషాలుంటే వాటిని పరిహారం చేసుకొనే మార్గాలను తెలియజేస్తాం, మీరు రు. 1-25 పైసలతో (పోస్టేజి అదనం)లో పంపగలరు. దీనిని ప్రయత్నించి చూడండి. మీకు తప్పక సంతృప్తి కలుగుతుంది.

PT DEV DUTI SHASTRI
Rai Jyotshi (A. I. W. I. P.) No. 86
JALLUNDUR CITY

చాంపియన్ పెన్ వాడండి!
పక్కని దస్తూరికి కడుచక్కనిదని దేశమంతటా ప్రఖ్యాతి చెందింది!



గుజరాత్ ఇండస్ట్రీస్ (ప్రై) లి.
4-1-704 బాంబాగ్ రోడ్, హైదరాబాద్. ఫోన్: 45008

మేలో 86 కేసుల ఆచూకీ

హోం మంత్రిత్వ శాఖ ప్రత్యేక పోలీసు విభాగం కృషి

న్యూఢిల్లీ, జులై 7—హోం మంత్రిత్వ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు విభాగం వారు అక్రమ ప్రవర్తన, అవినీతి అభియోగాలపై డిపార్టుమెంటల్ చర్య గైకొనడానికి మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖలకు 86 కేసులను నివేదించారు.

ఈ కేసులలో పదకొండుమంది గెజిటెడ్ ఆఫీసర్లు, 97 మంది ఇతరులు వున్నారు. ఆ నెలలో ఆరుగురు గెజిటెడ్ ఆఫీసర్లు, 74 మంది ఇతరులను రద్దుచేయడం జరిగింది. ముగ్గురిని ఉద్యోగాల నుంచి తొలగించారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 6—

పండి 1 కిలోగ్రాము	523-00
10 గ్రాములు	5-25
కొబ్బరికాయలు (1000)	
విజయవాడలో	360-00
పాలకొల్లులో	310-00
అమలాపురంలో	275-00
ధాన్యం (కొత్తవి)	
అక్కుట్లు	49-00
నెంబట్లు	—
బియ్యం (కొత్తవి)	
అక్కుట్లు	103-00
నెంబట్లు	115-00
అపరాలు	
కందులు	88-00
మినుములు	105-00
పెసలు	100-00
శనగలు	84-00
పేడుశనగ నూనె	230-00

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, జులై 5—

పేడుశనగ పిండి	84-00
పేడుశనగ నూనె	219-00

మోసపోకండి!
"శ్రీ గిరిజా గైడ్సు"
తీసికొనేటప్పుడు వాని
రచయిత 'శ్రీ వి. శోభనాచలం' గారి పేరు, పబ్లిషర్సు 'శ్రీ గిరిజాదేవి పబ్లిషర్సు, విజయవాడ-1' అను ఈ అక్షరాలు తప్పక గమనించి చదివి తీసికోండి!
నకిలీలను త్రిప్పికొట్టండి!

లాభదాయకం, అధునాతనం అయిన చిన్నతరహా
కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి
కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాగాని, సహాయ పరిశ్రమగాగాని లఘు పరిశ్రమ ప్రారంభించదలచియున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని రెండవ ముద్రణ చదవండి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు ముడి పదార్థాలు దొరుకు చోట్లు, యంత్రాలు వాయిదా పద్ధతిని తెప్పించుకొనడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నో విషయాలు దీంట్లో ఉన్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుర్తు బైండ్. ప్రతి ధర రు. 15-50, తపాలా ఖర్చు రు. 2-00. ఇతర భాషలు: ఇంగ్లీషు, మరాఠీ రు. 15-50, హిందీ రు. 16-00, గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రు 13-00.
COTTAGE INDUSTRY Ajab 57 P.B 1262, Behind Recruiting Office Near Red Fort. Subhash Marg Crossing DELHI-6. Telephone: 267835.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
విదేశాలలో ఇంటర్వ్యూలు
దేశాంతరాలలో వున్న భారతీయులకు, సాంకేతిక నిపుణులకు, ఇంజినీర్లకు, డాక్టర్లకు భారత ప్రభుత్వంలో వివిధ వర్గాలలోని పోస్టులకు శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనాసంఘం ఆధీనంలోవున్న సైంటిస్ట్స్‌పూల్‌లో చేర్చుకొనుటకు అర్హతలను నేరరిందడానికై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఇంటర్వ్యూలు చేయడానికి నిశ్చయించారు. ఇంటర్వ్యూలు లండన్‌లో (బ్రూనెల్ హాల్‌లో) ఈ సంవత్సరం నాల్గవ పాదంలోను, 1969 ఫిబ్రవరి నాటికి అట్లాంటా, వాషింగ్టన్‌లలోను ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ఈ పదవులకు అర్హతలు, దరఖాస్తు ఫారాలు మొదలైనవి న్యూఢిల్లీ-11, ధౌల్‌పూర్ హౌస్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సెక్రటరీ వారినుండి గాని లేకా విదేశాలలోని భారతీయ దౌత్య కార్యాలయాల నుండి గాని పొందవచ్చును. పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారాలను (a) 12 ఆగస్ట్ 1968 నాటికి భారతీయ దౌత్య కార్యాలయాలకు గాని లేక (b) న్యూఢిల్లీ-11, ధౌల్‌పూర్ హౌస్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ వారికి నేరుగా 19 ఆగస్ట్ 1968 తరువాత గాకుండా చేరునట్టు పంపవలెను.
davp 68/162